# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 251 | ఆదివారం 07 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




## ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్... అధికారులకు కీలకఆదేశాలు



ఎరువుల పరిస్థితిపై సీఎం చంద్రబాబు సమీక్ష

కలెక్టర్లు, ఎస్పీలతో టెలీకానారేన్స్ నిర్వహణ

రాష్ట్రంలో 77 వేల టన్నులకు పైగా నిల్వలు

త్వరలో రాష్ట్రానికి మరో 56 వేల టన్నులు

క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆదేశం

2లో

రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, వాటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరా అంశంపై ఆయన శనివారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో టెలీకానారేన్స్ నిర్వహించారు.



# ధర.. దగా

కర్నూలు బ్యూరో

# బోనస్ ఇస్తామంటున్న అధికారులు

ధరలు పతనమయ్యాయి. కష్టజీవులు దగా పడుతున్నారు.

ఉల్లి, టమోటా ధరలు పతనం

ఉల్లి కొనుగోళ్లపై చేతులెత్తేసిన ఏపీ మార్క్‌ఫెడ్

క్వింటా రూ.1,200కు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

మార్కెట్‌యార్డు కూడలిలో రైతన్నల ఆందోళన

2లో

జిల్లా లో ఉల్లి, టమోటా ధరలు పతనం కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడి మాట దేవుడెరుగు. పంట కోత, రవాణా ఖర్చులు కూడా రావ డం లేదంటూ ఏకరువు పెడుతున్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఉల్లి సాగు చేస్తున్న జిల్లాల్లో కర్నూలు అగ్రస్థానం ఉంటుంది. దేవనకొండ, సి.బెళగల్, గూడూరు, నందవరం, ఎమ్మిగనూరు, గోనేగండ్ల, ఆస్పరి, కోసిగి, ఆదోని మండలాల్లో ఉల్లి అధికంగా సాగుచేశారు. ఈ ఖరీఫ‌లో 10,797 హెక్టర్లలో ఉల్లి పంట వేశారు. గతం లో బోరుబావుల కింద ఒక్కటే సాగు చేస్తే, ప్రస్తుతం వర్షాధారంగా కూడా సాగుచేస్తున్నారు. ఎరువులు, పురుగుమందులు, సేద్యం, కూలీ రేట్లు పెరగడంతో పెట్టుబడి పెరిగి ఉల్లి సాగు భారంగా మారింది. దుక్కులు, పంట కోత, రవాణా కలుపుకొని ఎకరాకు రూ.85వేల నుంచి రూ.1.25లక్షల వరకు ఖర్చు

## వైసీపీ నేతలవి చిల్లర రాజకీయాలు



'ప్రజలకు ఉపయోగపడే పాజిటివ్ వాతావరణంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. కానీ వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. 'మెడికల్ కాలేజీలపై దుష్ప్రచారం చేస్తున్నారు. రూ.600 కోట్లు పెట్టి రిషికొండపై ప్యాలెస్ కట్టేబదులు వారి హయాంలోనే ఎందుకు మెడికల్ కాలేజీలు నిర్మించలేదు? వైసీపీ నాయకుల్లా మేం రాష్ట్రాన్ని దోచుకుని, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం లేదు' అని అనగాని అన్నారు.

## మార్చిలోపు టిడ్కో గృహాలు



# హైదరాబాద్‌లో రూ.30 వేల కోట్ల డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

హైదరాబాద్ శివార్లలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

మేడ్చల్‌లోని ఎండీ కంపెనీపై మహారాష్ట్ర పోలీసుల దాడులు

రూ.30 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దందాగా గుర్తింపు

ప్రమాదకరమైన ఎక్స్‌టీఎక్స్, ఎక్స్‌టీఎక్స్ మోలీ డ్రగ్స్ స్వాధీనం

32 వేల లీటర్ల ముడిసరుకు సీజ్, 13 మంది అరెస్ట్

2లో

హైదరాబాద్ శివారు ప్రాంతంలో భారీ డ్రగ్స్ రాకెట్ బట్టబయలైంది. మేడ్చల్ కేంద్రంగా నడుస్తున్న ఓ కంపెనీలో ఏకంగా రూ.30 వేల కోట్ల విలువైన డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు మహారాష్ట్ర పోలీసులు





# 'ఉపాధి' నిధులతో పంచాయతీ భవనాలు

ఒక్కోదానికి రూ.32 లక్షలు

ఆర్‌జీఎస్‌ఏ కింద 80శాతం

మరో 20శాతం ఎన్ఆర్ఈజీఎస్ మెటీరియల్ కోటా

జిల్లాకు 19 భవనాలు మంజూరు

2లో



## కవిత జాగృతిలోకి మొదలైన చేరికలు..

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ మోసం చేస్తోందని కవిత విమర్శ

బిల్లులకు ఆమోదం కోసం ప్రభుత్వం కనీసం ప్రయత్నించలేదని మండిపాటు

42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమం ఆగదన్న కవిత

2లో

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను దారుణంగా మోసం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, చట్టసవరణ పేరుతో నాటకాలాడుతోందని ఆమె ఆరోపించారు. శనివారం బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో పలువురు బీసీ సంఘాల నాయకులు కవిత సమక్షంలో జాగృతిలో చేరారు. జీహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ గోపు సదానందం, సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్, అరె కటిక సంఘం నేత సురేందర్ తమ అనుచరులతో కలిసి జాగృతి తీర్థం పుచ్చుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం కవిత చేస్తున్న

## కేసీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో సండ్ర వెంకట వీరయ్య భేటీ

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీరె చర్చ

సత్తుపల్లి నియోజకవర్గ స్థితిగతులపై ప్రత్యేకంగా ప్రస్తావన

2లో

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో సత్తుపల్లి మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య ఈరోజు భేటీ అయ్యారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కి వెళ్లిన సండ్ర ఆయనతో మర్యాదపూర్వకంగా



## గుజరాత్ శక్తిపీఠంలో తెగిన రోప్‌వే... ఆరుగురు దుర్మరణం

సరకు రవాణా రోప్‌వే తీగ తెగిపోవడంతో ఘటన

ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి

మృతుల్లో ఇద్దరు లిఫ్ట్‌మెన్లు, ఇద్దరు కార్మికులు

2లో



# ధర.. దగా!

చేస్తున్నారు. ఎకరాకు 80 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఉద్యాన శాఖ అధికారుల అంచనా. పెట్టుబడిపై 50 శాతం రైతుకు లాభం ఉండేలా 'కనీస మద్దతు ధర' నిర?యించాలని జస్టిస్ స్వామినాథన్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన క్వింటా రూ.2 వేలు పలికితేనే రైతులకు గిట్టుబాటు అవుతుంది. పంట చేతికొచ్చే సమయంలో కర్నూలు మార్కెట్‌లో ఉల్లి ధరలు పూర్తిగా పతనం అయ్యాయి. కూలీ, రవాణా ఖర్చులు కూడా రావడం లేదంటూ రైతులు కన్నీరు పెడుతున్నారు.

**ఆరు రోజులకు చేతులెత్తేసిన మార్క్‌ఫెడ్** ఉల్లి రైతులను ఆదుకోవడానికి సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ముందుకొచ్చింది. మద్దతు ధర రూ.1,200 నిర?యించి ఆ ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చింది. కర్నూలు మార్కెట్‌యార్డులో గత ఆదివారం ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా క్వింటా రూ.1,200కు కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. పెట్టుబడి కష్టాలు తీరుతాయని రైతులు ఆశించారు. ఆరు రోజుల్లో 1,200 టన్నులు ఉల్లి ఏపీ మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. 200టన్నులు ఇతర జిల్లాల్లోని రైతుబజార్లకు తరలించింది. వెయ్యి టన్నులు ఉల్లి కర్నూలు మార్కెట్‌లోనే నిలిచిపోయింది. కొనుగోలు చేసిన ఉల్లి బయటకు వెళ్లడం లేదు. దీనికి తోడు రోజుకు 3-5 వేల క్వింటాళ్ల దిగుబడులు మార్కెట్‌కు వస్తుంది. కొనుగోలు చేసిన ఉల్లి నిల్వలు ఆగిపోవడం, కొత్తగా కొనుగోలు చేసే ఉల్లి నిల్వలు ఎక్కడ ఉంచాలో తెలియని పరిస్థితి. కొనుగోలు చేయలేమంటూ ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులు చేతులెత్తేశారు.

**రోడ్డెక్కిన రైతన్నలు** ఏపీ మార్క్‌ఫెడ్ ఉల్లి కొనుగోళ్లను శనివారం ఆపేసింది. కర్నూలు మార్కెట్‌కు 4,127 క్వింటాళ్ల ఉల్లి దిగుబడలు రైతులు తీసుకొచ్చారు. కనిష్ఠంగా రూ.501లు, గరిష్ఠంగా రూ.1,249 ధర పలికితే, మధ్యస్థ ధర రూ.628 పలికిందని మార్కెట్ అధికారులు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కారు. మార్కెట్‌యార్డు కూడలిలో ధర్నాకు దిగారు. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రామకృషా?రెడ్డి ఆధ్వర్యంలో గళమెత్తారు.వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి రైతులకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసే వరకు ఆందోళన ఆపేది లేదంటూ భీష్మించారు. మార్కెట్‌లో అమ్మకాలు చేసిన వారం రోజుల్లోగా బోనస్ అమౌంట్ రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని జేసీ బి.నవ్య స్పష్టమైన హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

**బోనస్ డబ్బు వచ్చేనా..?**

ఉల్లి క్వింటాకు ప్రభుత్వం నిర?యించిన ధర రూ.1,200లు. మార్కెట్‌లో వ్యాపారులు క్వింటా రూ.500కు కొనుగోలు చేస్తే. మిగిలిన రూ.700లు వ్యత్యాసం అమౌంట్ బోనస్ రూపంలో ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని ఏపీ మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజరు రాజు తెలిపారు. బోనస్ డబ్బు వస్తుందా..? రైతులను వేధిస్తున్న ప్రశ్న. 2018లో కూడా ఇలాగే ధరలు పతనమైతే అప్పటి చంద్రబాబు ప్రభుత్వం కనీసం మద్దతు ధర రూ.700 నిర?యించింది. మార్కెట్‌లో అంతకంటే తక్కువ ధర పలికితే ఆ బ్యాలెన్స్ అమౌంట్ బోనస్‌గా ఇచ్చింది. తొలి విడతగా రూ.25 లక్షలు రైతుల ఖాతాలో జమ చేశారు. రెండో విడతలో అమ్మకాలపై కర్నూలు మార్కెట్లో పంట విక్రయించిన రైతులు జాబితా సేకరించి రూ.6.25 కోట్లు చెల్లించాలని ప్రభుత్వానికి నివేదిక పంపించారు. 2019 ఎన్నికల కోడ్ రావడంతో నిధులు ఆగిపోయాయి. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఆ దిశగా చర్యలు శూన్యం. దీంతో బోనస్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారానే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**టమెటాది అదే పరిస్థితి** పత్తికొండ, ప్యాపిలి, బిల్లెకల్లు, ఆస్పరి టమోటా మార్కెట్‌లలో టమోటా దిగుబడులు అమ్మకాల కోసం రైతులు తీసుకొచ్చారు. ధరలు పతనం కావడంతో కిలో రూ.5-6లు కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం పత్తికొండ మార్కెట్‌లో 40 కిలోలు టమోటా రూ.300లు కలిపింది. కొంత ఊపిరి పీల్చుకున్నారు. మెజార్టీగా కిలో రూ.5లోపే అమ్ముడుబోయిందని రైతులు పేర్కొన్నారు.

**క్వింటాలు రూ.250లకు కొనుగోలు చేశారు**

రెండు ఎకరాల్లో ఉల్లి సాగు చేశాను. ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి వచ్చింది. ఎకరం ఉల్లి పంట కోస్తే 130బస్తాలు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం క్వింటా రూ.1,200కు కొనుగోలు చేస్తున్నారని మార్కెట్‌కు తీసుకొస్తే, ఏపీ మార్క్‌ఫెడ్ కొనుగోలు చేయలేదు. వ్యాపారులు క్వింటా రూ.250లకు కొనుగోలు చేశారు. ప్రభుత్వం మిగిలిన మొత్తం బోనస్ ఇస్తుందని అధికారులు తెలిపారు. ఎప్పుడు వస్తుందో తెలియదు.

# 'ఉపాధి' నిధులతో పంచాయతీ భవనాలు

ఉపాధి హామీ పథకం మెటీరియల్ కోటా నిధులతో పంచాయతీ భవనాలను ప్రభుత్వం నిర్మించనుంది. అందుకు కేంద్ర ప్రభుత్వ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్‌ఏ) పథకం ద్వారా సుమారు 80శాతం మంజూరు కానున్నాయి. మరో 20శాతం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పథకం మెటీరియల్ కోటా నిధుల నుంచి సమకూర్చాలని నిర?యించింది. అలా రాష్ట్రంలో రెండు విడతలుగా 557 పంచాయతీల్లో భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అందులో జిల్లాకు సంబంధించి 19 ఉన్నాయి. ఇప్పటి వరకు భవనాలు లేని పంచాయతీల్లో వీటిని నిర్మించనున్నారు. గతంలో 2014-19 మధ్య టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు అనేక గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణాలు చేసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తెచ్చింది. వాటికి భవన నిర్మాణాలను చేపట్టింది. జిల్లాలోనూ అత్యధిక గ్రామాల్లో అటు పంచాయతీ, ఇటు సచివాలయ భవనం ఏదో ఒకటి ఉన్నాయి. కొద్ది గ్రామాల్లో ఏ భవనం లేకుండా అద్దె గదులు లేదా సర్పంచ్‌ల ఇళ్లలోనే పంచాయతీ కార్యాలయాలను కొనసాగిస్తున్నారు.

**వచ్చే ఏడాది మార్చి 31లోపు భవనాల నిర్మాణం పూర్తి**

స్థానిక పరిపాలనా వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా ఆర్‌జీఎస్‌ఏ పథకం కింద పంచాయతీ భవన నిర్మాణాలకు కేంద్రం సంకల్పించింది. 2022 ఏప్రిల్ నుంచి 2026 మార్చి 31 వరకు ఈ పథకం అమలులో ఉంటుంది. ఆ లోపు పంచాయతీ భవనాలు పూర్తికి కేంద్రం నిర?యించింది. అందుకు గాను కేంద్రం 80శాతం నిధులు సమకూర్చుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వాటాగా 20శాతం భరించాలి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను ఉపాధి పథకం మెటీరియల్ కోటా ద్వారా కేటాయింపునకు నిర?యించింది.

ఒక్కో భవన నిర్మాణానికి రూ.32 లక్షలు వ్యయం అంచనా కాగా అందులో రూ.7 లక్షలను ఉపాధి పథకం మెటీరియల్ కోటా నుంచి కేటాయించనున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సొంత భవనం లేని గ్రామాలు, సచివాలయాలు.. అలాగే తక్షణం భవన నిర్మాణానికి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీలకు ఇందులో ప్రాధాన్యం ఇచ్చారు.

**భవనం మంజూరైన పంచాయతీలు ఇవీ..**

తొలివిడత రాష్ట్రంలో 140 భవనాలు మంజూరు కాగా జిల్లాకు సంబంధించి ఒకే ఒక్కటి వెలిగండ్ల మండలం పందువ గ్రామ పంచాయతీ ఉంది. రెండో విడతలో పెద్దయాచవరం, నికరంపల్లి, పదమటిపల్లి, కె.కొత్తపల్లి, గంటవానిపల్లె, బాదేనాయక్ తండా, రామాయపాలెం, ఉమ్మనపల్లె, జోళ్లపాలెం, మోటుపల్లె, బూరేపల్లి, బాదినేనిపల్లి, ఎస్.కొత్తపల్లి,

జయరాంపురం, సంగాపురం, సంగంతండా పంచాయతీలకు భవనాలను మంజూరు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా త్వరలో నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డ్వామా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ తెలిపారు.

## తప్పించుకున రిమాండ్ ఖైదీలు దొరికారు



అనకాపల్లి జిల్లా చోడవరం సబ్‌జైలు నుంచి తప్పించుకున్న రిమాండ్ ఖైదీలు ఇద్దరినీ శనివారం విశాఖలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న నక్కా రవికుమార్ (30), బెజవాడ రాము (26) శుక్రవారం విధుల్లో ఉన్న డిప్యూటీ జైలర్‌ను సుత్తితో కొట్టి జైలు నుంచి పరారైన విషయం తెలిసిందే. వీరిని పట్టునేందుకు అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. అలాగే నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశారు. అందులో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ భరత్‌కుమార్‌రాజు తన సిబ్బందితో ద్వారకా నగర్ ఆర్టీసీ బస్‌స్టేషన్ పరిసరాల్లో గాలిస్తుండగా రవికుమార్, రాములు కాంప్లెక్స్ వైపు నుంచి డాబాగార్డెన్స్ వైపు నడుచుకుంటూ వెళ్లడం గమనించారు. గొల్లలపాలెం ఎస్‌బీఐ జంక్షన్ వద్ద చాకచక్యంగా ఇద్దరినీ పట్టుకున్నారు. ఇద్దరినీ చోడవరం పోలీసులకు అప్పగించారు.

# ఎలుగుబంటి బీభత్సం

### ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న అటవీశాఖాధికారులు

### మందస మండలంలో నలుగురిపై దాడి

### ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

### ఆందోళనలో ఉద్దానం వాసులు

మందస మండలం నారాయణపురం, సువరా?పురం, రంగనాథపురం గ్రామాల పరిధిలో శనివారం ఉదయం ఎలుగుబంటి బీభత్సం సృష్టించింది. జీడితోటల్లో పనులు చేస్తున్న జి.లక్ష్మినారాయణ, పందిరి పున్నయ్య, గొరకల మోహనరావు, పాపయ్యపై దాడి చేసింది. దీంతో స్థానికులు వారిని అంబులెన్స్‌లో హరిపురంలో ఆస్పత్రికి తరలించారు. వైద్యాధికారులు స్వరాజ్యలక్ష్మి, బాలకృష? చేశారు. ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. విషయం తెలుసుకున్న అటవీశాఖాధికారులు మురళీకృష?ం నాయుడు, నరేంద్రరెడ్డి తన సిబ్బందితో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హరిపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.ఎలుగుబంటి సంచారంతో ఉద్దానం ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం నారాయణపురంలో గొరకల పాపారావుపై ఎలుగుబంటి దాడి చేసిన విషయం తెలిసిందే. మళ్లీ శనివారం మరో నలుగురిపై దాడి చేయడంతో భయాందోళన చెందుతున్నారు. ఒక ఎలుగుబంటి లేదా రెండు మూడు సంచరిస్తున్నాయోమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**రోడ్డుపక్కన ఎలుగు కళేబరం** మందస మండలం జగన్నాథపురం రోడ్డు పక్కన శనివారం ఉదయం ఒక ఎలుగుబంటి కళేబరం స్థానికులకు కనిపించింది. ఈ విషయాన్ని పోలీసులకు, అటవీశాఖ అధికారులకు చెప్పారు. వారు అక్కడకు చేరుకుని ఎలుగుబంటి కళేబరాన్ని పరిశీలించారు. పశువైద్యుడు దువ్వాడ శ్రీకాంత్ పోస్టుమార్టం నిర్వహించారు.

# పొలం వెళ్లాలంటే.. గెడ్డ దాటాల్సిందే

### బూర్జపాడులో వాగునీటిలో నడుస్తూ వెళ్తున్న రైతులు

### పొంగి ప్రవహిస్తున్న బాహుదా

### బిక్కుబిక్కుమంటున్న బూర్జపాడు రైతులు

### ఏటా తప్పని ముంపు సమస్య

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రధాన సాగునీటి వనరు బాహుదా నది పొంగి ప్రవహిస్తుండడంతో.. బూర్జపాడు గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఏటా వర్షాకాలం వచ్చిందంటే చాలు వరదనీరు పోటెత్తి పొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఇచ్ఛాపురం మండలం బూర్జపాడులో దాదాపు 1,000 ఎకరాల ఆయకట్టు ఉంది. సుమారు 800 ఎకరాల పొలాలు నడిమిగెడ్డ, నాసిగెడ్డ అవతల ఉంటాయి. ఇవి బాహుదా నదికి అనుసంధానంగా ఉంటాయి. బాహుదాకు వరదలు వస్తే ఈ రెండు గెడ్డలు పొంగి ప్రవహిస్తాయి. దీంతో బూర్జపాడు ఆయకట్టు 800 ఎకరాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. అందుకే వ్యవసాయ పరికరాలు, యంత్రాలను ముందుగానే పొలాలకు తరలిస్తారు. జూన్‌లోనే వరి విత్తనాలు వేసిన సమయంలో ట్రాక్టర్లు, దమ్ముసెట్లు, ఇతర పరికరాలను తరలిస్తారు. మనుషులు అత్యంత ప్రమాదకర స్థితిలో గెడ్డలు దాటుతుంటారు. ఆ సమయంలో ప్రమాదం జరిగిన సందరాలు కూడా ఉన్నాయి. ఈ గెడ్డలపై కాజ్‌వేలు, వంతెనలు నిర్మిస్తామన్న పాలకుల హామీ కార్యరూపం దాల్చడం లేదు.

**ఇదీ పరిస్థితి..** బాహుదా నది.. ఒడిశాలో పుట్టి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తోంది. ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో 12 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తోంది. ఇచ్ఛాపురం పట్టణంతోపాటు మరో 30 గ్రామాలకు ప్రధాన సాగునీటి ఆధారం బాహుదే. కానీ నదికి సంబంధించి సరైన నిర్వహణ లేదు. నదిలో ఇసుక అక్రమ తవ్వకాలు, గత పాలకుల తప్పిదాలు, నదిలో నీటి ప్రవాహం మార్పులు తదితర కారణాలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒడిశా ఎగువ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన ప్రాజెక్టులు.. సరిహద్దున ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలకు శాపంగా మారుతున్నాయి. మన భూభాగంలో 18 కిలోమీటర్ల పరిధిలో ఉన్న 11 ఓపెన్ హెడ్ చానల్స్‌కు కనీసం మరమ్మతులు చేయలేకపోతున్నారు. గత వైసీపీ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. దీంతో పంట కాలువలు, గ్రోయిన్లు, రాతికట్టడాలకు రైతులే సొంతగా నిధులు వేసుకొని బాగు చేసుకునేవారు. బాహుదా ఆయకట్టు పరిధిలో 750 చెరువులు ఉన్నాయి. వాటికి నది నీటిని మళ్లించాలి. వరద పోటు తీరం, పంట పొలాలపై పడకుండా చిన్నపాటి కరకట్టలు నిర్మించాలి. బూర్జపాడు లాంటి పంచాయతీలు చాలా ఉన్నాయి. నది అవతల ప్రాంతంలో వ్యవసాయ భూములు ఉన్నాయి. అందుకే నదితో



పాటు సమీప గెడ్డలపై కాజ్‌వేలు, కల్వర్టులు కట్టాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఎరువుల లభ్యతపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్... అధికారులకు కీలక ఆదేశాలు

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎరువుల నిల్వలపై సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 77,396 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనికి అదనంగా, రేపు (ఆదివారం) కాకినాడ పోర్టుకు చేరుకోనున్న నౌక ద్వారా మరో 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. రాబోయే 10 రోజుల్లో అదనంగా మరో 41 వేల టన్నుల ఎరువుల నిల్వలు రాష్ట్రానికి రానున్నాయని వెల్లడించారు. దీంతో ఎరువుల కొరత అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, ఎరువుల సరఫరా వ్యవస్థలో ఎలాంటి లోపాలు ఉండకూడదని నొక్కిచెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులకు ఎరువులు సక్రమంగా అందుతున్నాయో లేదో పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

# మార్చిలోపు టిడ్కో గృహాలు

రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోపు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పి.నారాయణ చెప్పారు. కర్నూలు సమీపంలోని జగన్నాథగట్టు వద్ద టిడ్కో గృహ సముదాయాలను శనివారం ఆయన పరిశీలించారు. కర్నూలులోని టిడ్కో గృహాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.కోటి మంజూరు చేశామని నారాయణ తెలిపారు. కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా, జేసీ బి.నవ్య, 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రూ.30 వేల కోట్ల డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఆ రాష్ట్ర పోలీసులు, స్థానిక ఎండీ కంపెనీపై మెరుపుదాడులు నిర్వహించి భారీ స్థాయిలో మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

మేడ్చల్‌లోని సదరు సంస్థలో కొంతకాలంగా చట్టవిరుద్ధంగా డ్రగ్స్ ఉత్పత్తి జరుగుతున్నట్లు మహారాష్ట్ర పోలీసులకు సమాచారం అందింది. దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేపట్టిన అధికారులు, హైదరాబాద్ శివార్లలోని ఆ ఫ్యాక్టరీపై దాడి చేశారు. ఈ తనిఖీల్లో అత్యంత ప్రమాదకరమైన ఎక్స్‌టీఎక్స్, ఎక్స్‌టీఎక్స్ మోలీలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, ఈ డ్రగ్స్ తయారీకి వినియోగిస్తున్న సుమారు 32 వేల లీటర్ల ముడిసరుకును కూడా పోలీసులు సీజ్ చేశారు. డ్రగ్స్ తయారీలో నేరుగా పాల్గొంటున్న 13 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## కవిత జాగృతిలోకి మొదలైన చేరికలు..

పోరాటానికి మద్దతుగా తాము ఈ నిర?యం తీసుకున్నామని వారు స్పష్టం చేశారు. ఈ సందఠరేగా కవిత మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు ఈ ప్రభుత్వం కనీస ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళతామని అసెంబ్లీలో హామీ ఇచ్చి మాట తప్పారని గుర్తు చేశారు. ఒకవైపు కేంద్రం వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉండగా, మరోవైపు కేబినెట్ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపడం బీసీలను మభ్యపెట్టడానికేనని ఆమె అన్నారు. గవర్నర్ బిల్లులను తొక్కిపెట్టినా, ప్రభుత్వం న్యాయపోరాటం చేసి ఒత్తిడి తెచ్చే ప్రయత్నం కూడా చేయలేదని విమర్శించారు. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని కవిత స్పష్టం చేశారు. త్వరలోనే బీసీ సంఘాల నాయకులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు.

# కేసీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

సమావేశమయ్యారు. ఈ సందఠరేగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు సమాచారం.ముఖ్యంగా, సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ స్థితిగతులు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి వంటి అంశాలు వీరి భేటీలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలపై సండ్ర.. కేసీఆర్‌కు వివరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సమావేశం మర్యాదపూర్వకంగానే జరిగిందని, రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత లేదని సండ్ర వర్గీయులు చెబుతున్నప్పటికీ, తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీకి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది.

## గుజరాత్ శక్తిపీఠంలో తెగిన రోప్‌వే... ఆరుగురు దుర్మరణం

గుజరాత్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పంచమహల్ జిల్లా పావగఢ్ శక్తిపీఠంలో పెను విషాదం చోటుచేసుకుంది. సరకు రవాణాకు వినియోగించే కార్గో రోప్‌వే తీగ అకస్మాత్తుగా తెగడంతో ఆరుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే, ఈ మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ఈ దురెటన జరిగింది. పావగఢ్ కొండపైకి వస్తువులను చేరవేసేందుకు ఉపయోగించే కార్గో రోప్‌వే కేబుల్ ఒక్కసారిగా తెగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లిఫ్ట్‌మన్లు, ఇద్దరు కార్మికులతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు పంచమహల్ జిల్లా ఎస్పీ హరీశ్ దుధత్ ధృవీకరించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మరోవైపు, ఉదయం నుంచి బలమైన గాలులు వీస్తుండటంతో ప్రయాణికుల భద్రత దృష్ట్యా ప్యాసింజర్ రోప్‌వే సేవలను ముందే నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం కేవలం సరకు రవాణా రోప్‌వేలో మాత్రమే జరిగిందని స్పష్టం చేశారు. సుమారు 800 మీటర్ల ఎత్తులో ఉన్న మహాకాళి అమ్మవారి శక్తిపీఠానికి ఏటా 25 లక్షల మంది భక్తులు వస్తుంటారు. ప్రమాద వార్త తెలియగానే భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సాంకేతిక కారణాలతోనే ఈ ప్రమాదం జరిగిందా లేక మరేదైనా కారణం ఉందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ తర్వాతే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలుస్తాయని ఎస్పీ హరీశ్ దుధత్ వెల్లడించారు.

## కాకినాడలో మిలాద్ ఉన్-నబీ ర్యాలీలో పాలస్తీనా జెండాల కలకలం.. నాలుగు కార్లు సీజ్

కాకినాడలో మిలాద్ ఉన్-నబీ పర్వదినం సందఠరేగా నిర్వహించిన ర్యాలీలో చోటుచేసుకున్న ఓ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ర్యాలీలో పాల్గొన్న కొన్ని కార్లపై పాలస్తీనా జాతీయ జెండాలను ప్రదర్శించడంతో పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి, ఆ వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మిలాద్ ఉన్-నబీని పురస్కరించుకుని కొందరు ముస్లిం యువకులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ క్రమంలో నాలుగు కార్లపై పాలస్తీనా జెండాలను కట్టి ప్రదర్శించారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించి, ఆ నాలుగు కార్లను సీజ్ చేశారు. ప్రాథమిక విచారణలో ఆ కార్లలో కొన్ని అద్దెకు తీసుకున్నవని తేలింది.ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కొందరు యువకులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అసలు ఈ జెండాలను ఎందుకు ప్రదర్శించారు? వాటిని ఎవరు తయారు చేశారు? ఈ ఘటన వెనుక బయటి వ్యక్తుల ప్రమేయం ఏమైనా ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. అయితే, తమకు ఎలాంటి దురుద్దేశం లేదని యువకులు పోలీసులకు చెప్పినట్లు సమాచారం. పాలస్తీనా యుద్ధంలో అమాయక ప్రజలు మరణిస్తున్నారని, వారికి సంఘీభావం తెలిపేందుకే జెండాలు ప్రదర్శించామని వారు వివరించారు. ఈ ఘటనపై కాకినాడ సీఐ స్పందిస్తూ, "పాలస్తీనా జెండాలతో ప్రదర్శన చేసిన నాలుగు కార్లను సీజ్ చేశాం. కొందరు యువకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నాం. పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోంది" అని మీడియాకు వెల్లడించారు.

# రోడ్లపై నిలువ నీరు ఉంటే అవస్థలే




## డీఎంవో చంద్రశేఖర రావు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 6:** రోడ్లపై మురుగునీరు నిలువ నీరు ఉంటే ప్రజలు అవస్థలు పడాల్సి వస్తుందని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు అన్నారు. శనివారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమలకాలువ గ్రామాన్ని నంద్యాల జిల్లా మలేరియా అధికారి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని వీధులన్నిటిని పరిశీలించారు. సిమెంటు రోడ్ల కిరుపక్కన డ్రైనేజీ సిస్టం లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై ప్రవహిస్తుందన్న విషయాన్ని గుర్తించారు. నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు లార్వా గుడ్లను ఉత్పత్తి చేస్తాయని, ఈ కారణంగా దోమలు పెరిగిపోయి ప్రజలపై దాడి చేయడం వల్ల ప్రజలు జ్వరాల బారిన పడతారు అన్న విషయాన్ని తెలియజేశారు. ఇళ్ళ ముందర ఉన్న డ్రమ్ములలోను గచ్చులలోను చాలా రోజుల వరకు నీటిని నిల్వ ఉంచరాదని ప్రజలకు సూచించారు. ఇళ్లలోని కూలర్లు ఫ్రిజ్లలో సైతం నీటిని నిల్వ ఉంచరాదని వారం రోజులకొకసారైనా వాటిని పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు రావడం సహజమని, ప్రజలు ముందు జాగ్రత్త చర్యగా కాచి వడపోసిన నీటిని తాగాలని సూచించారు. తర్వాత డిఎంఓ చంద్రశేఖర రావు గ్రామ సర్పంచ్ ఇంటికి వెళ్లారు. గ్రామంలోని రక్షిత మంచినీటి సరఫరా పథకానికి సంబంధించిన ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తూ ఉండాలని గ్రామ సర్పంచ్ మేరీ పుష్పాంజలి కి జిల్లా మలేరియా అధికారి సూచించారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన పడితే సంబంధిత ఆరోగ్య ఉప కేంద్రానికి వెళ్లి చికిత్సలు చేయించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు వెంట వైద్యాధికారి దినేష్ హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ, ఎమ్ ఎల్ హెచ్ పి మోహన్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మోహన్ నాయక్ ఏఎన్ఎం శాంతమ్మ, ఆశాలు ప్రపు ల్లా భాగ్యమ్మ లు మాజీ ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్ పాల్గొన్నారు. జిల్లాస్థాయి వైద్య శాఖకు చెందిన అధికారులు ఒకరికి తెలియకుండా ఒకరు గ్రామాన్ని సందర్శించడంతో, ప్రజల ఆందోళనకు గురయ్యారు. గ్రామంలో ఏమి జరిగిందంటూ ప్రజలు ఒకరినొకరు




చర్చించుకున్నారు.

**కడమల కాలువలో మెడికల్ క్యాంప్** కడమల కాల్వ గ్రామంలో వైద్య సిబ్బంది శనివారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. అంగన్వాడి పాఠశాల దేవాలయాలు చర్చి పరిధిలో ఉన్న ప్రాంతాలలోని ప్రధాన కూడలిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బ్లడ్ ప్రెషర్ షుగర్ తో పాటు హిమగ్లో బియన్ పరీక్షలను నిర్వహించారు. రక్తహీనత గల వారిని గుర్తించి మాత్రలను పంపిణీ చేశారు. బెంగాల్ రెడ్డి పేట లింగాపురం గ్రామాలలో ఇదివరకే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని, మధ్యాహ్నం నుండి వైద్య సిబ్బంది సోమయాజుల పల్లి గ్రామంలో కూడా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారని వైద్యాధికారి దినేష్ తెలిపారు.

## కడమల కాలువలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 6 :** జిల్లా ఆరోగ్య వైద్యాధికారి వెంకటరమణ శనివారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అన్ని రకాల జబ్బులకు సంబంధించిన మందులు ఉన్నాయా? లేదా? అన్న వాటిపై విచారించారు. ప్రతి సిరప్ సీసాలను క్షుణ?ంగా పరిశీలించారు. వాటికి కాలపరిమితి ఉందా లేదా అన్న విషయాన్ని కూడా పరిశీలించారు.ఓపి రిజిస్టర్ ను పరిశీలించి రాపిడ్ డయాగ్నొసిస్ టెస్టులను ఎంతమందికి చేశారు అన్న విషయాలను గురించి సంబంధిత వైద్యాధికారి దినేష్ ను అడిగి తెలుసుకున్నారు. 6 మందికి పరీక్షలు నిర్వహిస్తే అందరికీ నెగిటివ్ రిపోర్టు వచ్చిందని అందరికీ వైరల్ ఫీవర్ సోగినట్టుగానే గుర్తించడం జరిగిందని వైద్యాధికారి దినేష్ బి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ వివరించారు. గ్రామంలో పలు వీధులలో డీఎంహెచ్వో తిరిగి పరిశీలించారు. ఇక్కడ జ్వరం కేసులు నమోదు కాలేదని గుర్తించారు. డిఎంహెచ్వో వెంకటరమణ వెంట వైద్యాధికారి దినేష్, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ,ఎమ్ ఎల్ హెచ్ పి మోహన్ రెడ్డి, మలేరియా హెల్త్ అసిస్టెంట్ మోహన్ నాయక్, ఏఎన్ఎం శాంతమ్మ ఆశాలు ప్రఫుల్ల, భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

# ఓంకారం లో ఆలయం మూసివేత

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబరు 6:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఓంకార క్షేత్రంలో వెలసిన శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి ఆలయాన్ని ఈనెల ఏడవ తేదీన మూసి వేస్తున్నట్టు ఆలయ నిర్వహణ అధికారి నాగప్రసాద్ తెలిపారు. ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఆలయాన్ని మూసి వేయడం జరుగుతుందని అన్నారు. సోమవారం తెల్లవారుజామున ఆలయ సంప్రోక్షణ అనంతరము శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తిరిగి దర్శనం కల్పించబడుతుందని భక్తులు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరడం జరుగుతుందని ఏవో నాగప్రసాద్ తెలిపారు.

# ఆర్టీసీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

## కనీస వేతనం 26,000 ఇవ్వాలి .

## ఏఐటియుసి డిమాండ్.

**పల్లె వెలుగు నంద్యాల.** ఆర్టీసీ డిపోల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు, పల్లె వెలుగు, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు క్లీనింగ్ చేస్తున్న కార్మికులు బస్సు టైమింగ్స్ అనౌన్స్ చేస్తున్న కార్మికులు, బస్టాండు లిమిట్స్ లో పనిచేస్తున్న స్వీపర్సు, కార్మికులందరినీ రెగ్యులర్ చేసి కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య ఉమ్మడి జిల్లా మాజీ డిప్యూటీ కార్యదర్శిగా పనిచేసిన మురళీధరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు నంద్యాల ఆర్టీసీ డిపో లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు 50 మంది చేరడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశానికి నంద్యాల పట్టణ ఏఐటీయూసీ కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సుంకయ్య మాట్లాడుతూ ఏఐటియుసి భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1920లో ఆవిర్భవించి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న చరిత్ర గల సంఘం ఏకైక కార్మిక సంఘం ఏఐటియుసి అని కార్మికపక్షపాతిగా 44 కార్మిక సంక్షేమ చట్టాలను సాధించి అశేష త్యాగాలు చేసినటువంటి చరిత్ర ఉందని అన్నారు . ఇలాంటి సంఘంలో చేరి తమ హక్కు ల సాధన కోసం కలిసి రావడం శుభ పరిణామమని వారన్నారు. ఆర్టీసీ కాంట్రాక్టర్లు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ప్రకారం ప్రభుత్వ జీవోల ప్రకారం




జీతాలు చెల్లించాలని కార్మికులపై వేధింపులు ఆపి సామాజిక భద్రత కల్పించడంలో కలిసి రావాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ డిపోలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయడం కోసం కనీస వేతనం ఇవ్వడం కోసం పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి కార్మికుల నాదుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం కోసం కార్మిక సంఘాలతో చర్చించాలని కోరారు అనంతరం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది . నూతన సమితి గౌరవ అధ్యక్షులుగా డి.శ్రీనివాసులు , అధ్యక్షుడుగా శివ ,ప్రధాన కార్యదర్శిగా గౌస్ పీరా ఉపాధ్యక్షులుగా రాజు ఆశీర్వాదమ్మ పవన్ సహాయ కార్యదర్శులుగా మరియమ్మ కృపావతి చెన్నయ్య కోశాధికారిగా హుస్సేన్ ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమన శ్రీనివాసులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన "ప్రజా దర్బార్ "లో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## కర్నూలు పోలీసులకు 'హంటర్' అనే నూతన జాగిలం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా పోలీసులకు కేసుల ఛేదనలో సహాయపడటానికి, నేరస్థులను పట్టుకోవడానికి 'హంటర్' అనే కొత్త జాగిలం అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళగిరి పోలీసు హెడ్ క్వార్టర్స్ నుంచి కర్నూలుకు చేరుకున్న ఈ నూతన జాగిలాన్ని శనివారం ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. బెల్జియం మలినాయిస్ జాతికి చెందిన హంటర్, విజయవాడ మంగళగిరి హెడ్ క్వార్టర్స్ 6వ బెటాలియన్లో 10 నెలల పాటు పేలుడు పదార్థాలను గుర్తించడంలో ప్రత్యేక శిక్షణ పొందింది. ఈ జాగిలం రాకతో జిల్లా పోలీసు డాగ్ స్క్వాడ్లో మొత్తం జాగిలాల సంఖ్య 9కి పెరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ డాగ్ స్క్వాడ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషించే జాగిలాల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జావేద్, డాగ్ స్క్వాడ్ ఇన్ఛార్జ్ రాజు, డాగ్ హ్యాండ్లర్ శేఖర్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం పల్లెకు పోదాం కార్యక్రమం అమలు



**కర్నూలు జిల్లాలో జిల్లా కలెక్టర్ చొరవతో**
**అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమం**
**79 గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమంలో**
**పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్లు**
**ప్రభుత్వ సంస్థలు, వ్యవస్థల పనితీరును**
**పరిశీలించిన అధికారులు**
**పల్లెకు పోదాం సమస్యలు**
**పరిష్కరించేందుకు తగిన చర్యలు**
**తీసుకుంటాం**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కలెక్టరేట్** కర్నూలు జిల్లాలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా చొరవతో "పల్లెకు పోదాం" అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లాలో మండలానికి 3 గ్రామాల చొప్పున 79 గ్రామాల్లోస్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లు, హాస్పిటల్స్, హాస్టల్స్, రైతు సేవా కేంద్రాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు తదితర ప్రభుత్వ సంస్థలను తనిఖీ చేశారు. అలాగే రోడ్లు, నీటి సరఫరా, ఇళ్ళ నిర్మాణాలు తదితర అంశాలను కూడా పరిశీలించారు..ఆయా గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులను, పరిష్కరించాల్సిన సమస్యలను పల్లెకు పోదాం ఆన్లైన్ వెబ్సైట్ లో పొందుపరిచారు..వీటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..

**కల్లూరు మండలం పర్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా** కల్లూరు మండలం పర్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, %ూను=%, అంగన్వాడీ కేంద్రం,ఆస్పత్రి, గ్రామ సచివాలయం, సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను గుర్తించి, పనులను మంజూరు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ నిర్మాణాలకు మంజూరు చేశారు. గ్రామ సచివాలయం ఎదురుగా, అంగన్వాడీ కేంద్రం ఎదురుగా రోడ్లు బాగాలేకపోవడంతో సిమెంట్ రోడ్లు మంజూరు చేశారు.. అలాగే సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో నిర్మాణంలో ఆగిపోయిన భవనాలను పూర్తిచేస్తామని తెలిపారు..పర్ల నుండి చిన్న టేకూరు, సింగవరం వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు పై ఉన్న కల్వర్టు బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా మంజూరు చేశారు.

**విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచిగా అందించాలి** తొలుత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి,కిచెన్ షెడ్, టాయిలెట్స్, నీటిసరఫరాను పరిశీలించారు. కిచెన్ షెడ్ బాగోలేదని, బాగు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచిగా అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టాయిలెట్స్ ను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.. అనంతరం.పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు..కేవలం 5 నెలలు మాత్రమే సమయం ఉందని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఖచ్చితంగా 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తీర?త సాధించాలని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...యూనిఫాం , షూస్ కిట్స్ వచ్చాయా, మిడ్ డే మీల్స్ రుచిగా ఉందా, ఏ ఏ రోజులలో కోడిగుడ్డు ఇస్తున్నారు, ఉపాధ్యాయులు ఏవిధంగా పాఠాలు చెప్తున్నారు, అర్థమయ్యే రీతిలో పాఠాలు చెబుతున్నారా అని విద్యార్థులతో ఆరా తీశారు.. విద్యార్థులు అన్నీ బాగున్నాయని సమాధానం ఇచ్చారు..

**ప్రతి రోజు క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించాలి** ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ ను పరిశీలిస్తూ ప్రతి రోజు క్లోరినేషన్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ని ఆదేశించారు... నీటి లో క్లోరిన్ శాతం ఎంత ఉందని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో పరీక్షలు చేయించారు. పరీక్షకు సక్రమంగా చేయలేదని ఇంజనీరింగ్ అసిస్టెంట్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంక్ కి మరమ్మతులు చేయించాలని ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..

**సెప్టెంబర్ చివరి నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయండి** గ్రామంలో ఈ క్రాప్ బుకింగ్ శాతం తక్కువగా ఉందని, పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా సెప్టెంబర్ చివరి నాటికి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను ఆదేశించారు. వెంటనే ఇద్దరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు షో కాజ్ నోటీసులు జారీ చేసి ఎక్స్ప్లనేషన్ కోరాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు.. లైవ్ స్టాక్ ఎంత ఉందని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ ను ఆరా తీశారు... వ్యాక్సినేషన్ వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ ను ఆదేశించారు..అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు.. పెన్షన్ వస్తోందా, ఇంటి దగ్గరకే వచ్చి ఇస్తున్నారా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు వచ్చాయా అంటూ ఆరా తీశారు. అన్నీ వచ్చాయని గ్రామస్థులు తెలిపారు.. పెన్షన్లు లేని వారు కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని, ఇల్లు, ఇంటి స్థలం లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ గ్రామస్తులకు సూచించారు. పెన్షన్ల కోసం, ఇల్లు, ఇళ్ల స్థలాలు కావాలన్న వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు..

**పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించండి** గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు... పిల్లలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా?? టాయిలెట్ సదుపాయం ఉందా?? అనే అంశాలను చూశారు. పిల్లలకు రైమ్స్, టేబుల్స్ వంటి ప్రాథమిక విద్య సామాగ్రి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మండల ఫండ్స్ ద్వారా మరమ్మత్తులో ఉన్న అంగన్వాడీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి, పిల్లలకు అనుకూల వాతావరణం కల్పించాలంటూ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...

**గ్రామ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించండి** ఆయుష్మాన్ భారత్ హెల్త్ మరియు వెల్నెస్ కేంద్రం (విలేజ్ క్లినిక్-2) ను ఆ%శ్రీశ్రీ% తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. క్లినిక్లో వైద్యం కోసం వచ్చిన అక్కమ్మ (60)తో కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రిలో మంచి వైద్య సేవలు అందుతున్నాయా, మందులు బాగానే ఇస్తున్నారా ? అని ప్రశ్నించారు.. నాకు కొద్ది రోజులుగా బీపీ సమస్య ఉందని మందులు తీసుకోవడానికి ఇక్కడికే వస్తానని సిబ్బంది చాలా బాగా చూసుకుంటారన్నారు.. రోజువారీగా క్లినిక్కు ఎన్ని ఓపి లు వస్తాయి? ఎన్ని రకాల ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తున్నారు? గ్రామంలో ప్రస్తుతం ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారు? హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు ఎంతమంది ఉన్నారు? వారి ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారా లేదా? అని కలెక్టర్ క్లినిక్ సిబ్బందిని ఆరా తీశారు. క్లినిక్ సిబ్బంది అందిస్తున్న సేవలకు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.. గ్రామ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు..

**విద్యార్థుల సంక్షేమం కోసం అధికారులు మరింత శ్రద్ధ చూపాలి** సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్లోని స్టోర్ రూమ్, గదులు, వసతి సదుపాయాలను పరిశీలించి, విద్యార్థుల సంఖ్య, వారికి అందుతున్న భోజనం, ఆరోగ్య సదుపాయాలు, పాఠశాల హాజరు వంటి అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులను ఆరా తీశారు. వసతి గృహం కోసం నిర్మిస్తూ, ఆగిపోయిన అసంపూర? భవనాన్ని నిర్మిస్తామని కలెక్టర్ అధికారులకు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం అధికారులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు...

**పత్తి పంటను పరిశీలించిన జిల్లా కలెక్టర్** పత్తి పంటను పరిశీలించి, రైతులతో ముచ్చటించారు. పంట పరిస్థితులు, పెట్టుబడి ఖర్చులు, దిగుబడి, విక్రయాలు వంటి అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. కలెక్టర్ మిన్నల అనే రైతుతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పత్తి పొలం సాగు చేస్తున్నారు? ఎకరాకు ఎంత ఖర్చు అవుతోంది? పత్తి దిగుబడి ఎలా ఉంది? వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి ఈ క్రాప్ నమోదు చేశారా? అని ప్రశ్నించారు. దీనికి రైతు స్పందిస్తూ 7 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నాము. ఈసారి వర్షాలు బాగా కురవడంతో పంట బాగా ఉంది. ఎకరాకు సుమారు రూ 40వేల వరకు ఖర్చు అవుతోంది. పత్తిని ఆదోని లేదా నాగలాపురం మార్కెట్లలో విక్రయిస్తాము. వ్యవసాయ శాఖ అధికారులు పొలానికి వచ్చి ఈ క్రాప్ నమోదు చేశారు అని తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు ఎంపిడిఓ జి. ఎన్.ఎస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ విష? వర్ధన్ పాల్గొన్నారు..



## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... కర్నూలు నగరంలోని ఎన్.ఆర్ పేటలో రహ్మతీయ ఫౌండేషన్ మరియు మెడికవర్ హాస్పిటల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు...ఈ సందర్భంగా ఎంపీ ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు... అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో రహ్మతీయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇర్షద్ బాషా, తదితరులు పాల్గొన్నారు

## బెస్ట్ అవార్డు టీచర్లను సన్మానించిన విద్యాశాఖ అధికారులు..

మండల కేంద్రంలోని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానో త్సవాన్ని కార్యక్రమాన్ని ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు విద్యాశాఖ అధికారులు, మరియు పి ఆర్ టి యు స్టేట్ నాయకుడు డి జాకీర్ హుస్సేన్, మండల నాయకుడు ఎం జాకీర్ హుస్సేన్ ,ప్రధాన ఉపాధ్యాయులు దేవదానం, ఉస్మాన్, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అవార్డు గ్రహీతలకు శిరీష, గని రసూల్, రాధమ్మ, మనోహర్, యూపీ స్కూల్ ..సంతోష్ కుమార్( హిందీ పండిట్) జె మల్లేశ్వరి (హిందీ పండిట్) ఉర్దూ.. ఇషత్ నాజ్, షాజహా , దృశ్యాలువ కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చిన్న మద్దిలేటి పి ఆర్ టి యు స్టేట్ నాయకుడు డి. జాగర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష?న్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత విలువల కలిగిన ఉపాధ్యాయులముగా రాణించాలని కోరారు. విద్యార్థులను విజ్ఞానవంతులుగా మేధాశక్తి సంపన్నులుగా తీర్చిదిద్దడంలో గురువు కృషి వెలకట్టలేనిదని మరియు గురువు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాక జీవితాలను తీర్చిదిద్ది, వారిని మంచి పౌరులుగా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తయారు చేస్తాడు.


# అమెరికా టారిఫ్ ల పెంపుకు వ్యతిరేకంగా నంద్యాలలో నిరసన

## సిపిఐ. సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ .




**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 06. పల్లె వెలుగు** భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ నంద్యాలలో సాయిబాబా నగర్ సర్కిల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఎం పట్టణ కార్యదర్శి డి లక్ష్మణ్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం జరిగింది . ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకుడు చౌడప్ప హాజరు కావడం జరిగింది .ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్, న్యూడెమోక్రసీ నాయకులు పి సుంకయ్య, ఏ నాగరాజు, జి నాగరాముడు, రామచంద్రుడు, తోటమద్దులు, మహమ్మద్, భార్గవ్, నరసింహ, మురళీధర్, రాంబాబు, మహమ్మద్ గౌస్, సోమన్న, వెంకట లింగం, డి శ్రీనివాసులు, లక్ష్మీదేవి, సుశీలమ్మ హాజరైనారు . అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడింది. ఆక్వా, టెక్ టైల్స్ , గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయి. దేశ సముద్ర ఉత్పత్తులలో 40% ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నది. ఏటా సుమారు 2000 కోట్ల డాలర్ విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతులు మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లో రొయ్యల చేపల రైతులు తీవ్ర సంక్షేమంలో చిక్కుకున్నారు. అలాగే గార్మెంట్స్ టెక్స్టైల్స్ రంగాల్లో అనకాపల్లి శ్రీ సత్య సాయి గుంటూరు, పల్నాడు, ఒంటి జిల్లాలలోని ఫ్యాక్టరీలు స్విమ్మింగ్ మిల్లులలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తుంది. ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులు కావడం గమనార్థం మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతున్నదని అన్నారు .ఇప్పటికైనా ట్రంప్ నిర?యాన్ని మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించాలని వామపక్ష పార్టీలుగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు కార్యకర్తలు హరినాథ్, జైలాం, గోకారి, గోపాల్, జిలాన్ భాష, శివలింగం, సంజీవులు, సత్యం తో పాటు 100 మంది పాల్గొన్నారు .

# కర్నూలులో హైకోర్టు బెంచ్: ప్రతిపాదనల దశలోనే చిక్కులు, అడ్డంకులు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాయలసీమ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అయిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రస్తుతం ప్రతిపాదనల దశలోనే ఆగిపోయినట్లు తెలుస్తోంది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి సానుకూలత ఉన్నప్పటికీ, హైకోర్టు ఫుల్ కోర్ట్ (అన్ని జడ్జీల సమావేశం) నుండి ఇంకా స్పష్టమైన అభిప్రాయం రాకపోవడమే ప్రధాన కారణం అని వి.వి.నాయుడు, రాయలసీమ యువజన పోరాట సమితి అధ్యక్షుడు పేర్కొన్నారు.

**ప్రతిపాదన, ఆమోదం ప్రక్రియ** హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియలో మొదటి అడుగుగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఇప్పటికే కర్నూలులో బెంచ్ ఏర్పాటు చేయాలని తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది. అయితే, దీనిపై తుది నిర?యం తీసుకోవడానికి ముందు హైకోర్టులోని జడ్జీలందరూ సమావేశమై తమ అభిప్రాయాన్ని కేంద్రానికి తెలియజేయాలి. ఈ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. హైకోర్టు అభిప్రాయం వచ్చిన తర్వాతే కేంద్ర న్యాయశాఖ దీనిపై నిర?యం తీసుకుని, రాష్ట్రపతి నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా బెంచ్ ఏర్పాటు అవుతుంది.

**ఆలస్యానికి కారణాలు** హైకోర్టు ఫుల్ కోర్ట్ ఇంకా సమావేశం కాకపోవడానికి పలు కారణాలు ఉన్నట్లు నాయుడు తెలిపారు. న్యాయవ్యవస్థలో అంతర్గత విభేదాలు, కొంతమంది న్యాయవాదులు, జడ్జీలకు హైకోర్టు విభజన వల్ల కేసుల నాణ్యత, సమన్వయం తగ్గుతుందనే అభిప్రాయం ఉండటం వంటివి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. అంతేకాకుండా, కర్నూలులో బెంచ్ వద్దని దాఖలైన కొన్ని పిటిషన్లు కూడా జాప్యానికి కారణమవుతున్నాయని చెప్పారు. అమరావతి, విజయవాడ బార్ అసోసియేషన్లు కూడా ఈ ఏర్పాటుకు వ్యతిరేకంగా లాబీయింగ్ చేస్తున్నాయని ఆరోపించారు.

**ప్రత్యామ్నాయ మార్గాలు** శాశ్వత బెంచ్ ఏర్పాటు ఆలస్యం అయితే, ప్రత్యామ్నాయంగా కర్నూలులో క్యాంప్ కోర్టులు లేదా సర్క్యూట్ బెంచ్ (నెలలో కొన్ని రోజులు మాత్రమే విచారణలు నిర్వహించడం) ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తేవచ్చని నాయుడు అభిప్రాయపడ్డారు. న్యాయసేవలను వికేంద్రీకరించడానికి ప్రత్యేక న్యాయ వర్గాన్ని ఏర్పాటు చేయాలని కూడా కోరవచ్చని తెలిపారు. తుదిగా, ప్రజల డిమాండ్ బలంగా ఉండి పోరాటాలు సాగితేనే ఈ కల నెరవేరుతుందని, లేకపోతే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఒక కళగానే మిగిలిపోయే అవకాశం ఉందని వి.వి.నాయుడు అన్నారు.

# కుడా నిధులు రూ.29.84 లక్షలతో కర్నూలు నగరంలో 100 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు





## రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** .కుడా నిధులు రూ.29.84 లక్షలతో కర్నూలు నగరంలో 100 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో కర్నూలు నగరంలో 100 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు సంబంధించి కుడా నిధులు రూ.29.84 లక్షల చెక్ ను మంత్రి చేతుల మీదుగా కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు అందించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీని ప్రోత్సహిస్తూ ఉంటారని తెలిపారు. వారి ఆశయాల మేరకు జిల్లాలో కర్నూలు నగరంలో ఏ ఐ టెక్నాలజీ తో కూడిన 100 సిసి టీవీ కెమెరాలను కూడా నిధులతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకే నగరంలో 150 సీసీటీవీ లను మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ అధునాతన సిసి టీవీ కెమెరాల ద్వారా నగరం లో నేరాల నియంత్రణకు వీలవుతుందని, క్రిమినల్స్ తప్పించుకోలేరని మంత్రి తెలిపారు.. సి సి టీవీ కెమెరాలకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేసిన కూడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్నూలు నగరం శాంతి భద్రతలతో ప్రశాంతంగా ఉండేందుకు, నేరాల నియంత్రణకు తోడ్పడాలన్న లక్ష్యంతో కుడా నిధులు మంజూరు చేశామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ రహదారి భద్రత లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ కు వీలుగా నగరంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.. ఇదివరకే మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 150 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం కుడా నిధులతో మరో 100 అత్యాధునిక సాఫ్ట్వేర్ తో కూడిన కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కర్నూలు నగరంలో ఏడుకోట్లతో రోడ్ల నిర్మాణం, సుందరీకరణ పనులను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ నగరంలో 250 కెమెరాల తో నియంత్రణకు వీలుగా పకడ్బందీ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఇన్విజిబుల్ పోలీస్ – విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇస్తున్నామని అందులో భాగంగానే సాఫ్ట్వేర్ తో కూడిన 100 కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ కర్నూలు నగరంలో సర్వేలెన్సు, శాంతిభద్రతలు మరింత మెరుగుపడేందుకు వీలుగా కుడా నిధులతో 100 సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై మెడికల్ క్యాంపులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 6 :** గ్రామాలలో సీజనల్ వ్యాధులు విజ ృంభిస్తూ ఉండటంతో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఆరోగ్య వైద్యాధికారి వెంకటరమణ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది శనివారం మెడికల్ క్యాంపులను నిర్వహించారు. వర్షాకాలం కావడంతో పాటు వాతావరణంలో మార్పులు సంభవిస్తున్న కారణంగా సాధారణంగా సంభవించే జ్వరము దగ్గు జలుబుల బారిన పడి సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించి గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపులను నిర్వహిస్తూ ఉన్నారు. ఆరోగ్య కార్యకర్తలు,, ఎం ఎల్ హెచ్ పి లు,ఆశా వర్కర్లు హెల్త్ సూపర్వైజర్ తో పాటు అందరూ కలిసి గ్రామాలలో సర్వే సైతం నిర్వహిస్తూ ఉన్నారు. మీ ఇంట్లో జ్వరాలు ఉన్నాయా దగ్గు జలుబులతో ఇబ్బందులు పడుతున్నారా అంటూ ప్రశ్నిస్తూ విచారణ చేస్తున్నారు. చిన్నచిన్న జబ్బులకు గురైన వాని పరీక్షించి మందులను ఇస్తూ ఉన్నారు. అపరిశుభ్ర పరిస్థితుల వల్ల దోమలు వ్యాప్తి చెంది వ్యాధులకు గురి అవుతున్నారని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మరోవైపు బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వ్యాధిగ్రస్తులు క్యూ కడుతున్నారు. వందకు పైగా ఓపి వస్తుందని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య పరిధిలో ఉన్న గ్రామాలతో పాటు ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు సైతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు పొందుతూ ఉన్నారు. ఇరువురు వైద్యులలో ఒక వైద్యురాలు సబిత ట్రైనింగ్ కు వెళ్లగా మరో వైద్యురాలు భావన రెడ్డి ఆసుపత్రిలో ఉండి సేవలందించారు.

**ఎరుకల కాలనీలో** బండి ఆత్మకూరు మజరా ఎరుకల కాలనీలో మలేరియా ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి ప్రజలకు వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించారు. పరిసరాలను పరిశోధనంగా ఉంచుకోవాలని, గచ్చులలో డ్రమ్ములలో నీరు నిల్వ ఉంచుకుంటే దోమలు వ్యాప్తి చెందుతాయని ప్రజలకు సూచించారు. ఎప్పటికప్పుడు గజ్వాలలో బ్రాహ్మణులలో నీరు పారబోస్తూ ఉండాలని దీనివల్ల లార్వా ఉత్పత్తి కాదని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు ప్రజల ధరిన చేరవన్న విషయాన్ని గుర్తుపెట్టుకుని మసులుకోవాలని సూచించారు.

# ఆదోని నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే క్షమాపన చెప్పాలి

**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 6**ఆదోని నియోజకవర్గ ప్రజలు వలసలు పోయే ప్రజలను పశువులతో పోల్చిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక తరపున డిమాండ్ చేస్తున్నాము నూర్ అహ్మద్ అన్నాడు ఆయన మాట్లాడుతూ మీలాంటి ఎమ్మెల్యేల అవినీతి,చేతకానితనం కారణంగా ఉపాధి కోసం వలస వెళు తున్న ఆదోని ప్రజలను పశువుల వలే వలస వెళ్తున్నారని అవమానించడం చాలా దారుణం. అన్నారు ముక్కు మొహం తెలియని తమరిని ఓటు వేసి గెలిపించినందుకు ఆదోని ప్రజలను బాగానే గౌరవిస్తున్నారు ఎమ్మెల్యే గారు. ఆదోని జిల్లా కోసమై ముఖ్యమంత్రి గారికి, మంత్రులకు ఒక్క వినతిపత్రమూ కూడా ఇవ్వకుండా, ఒక్క పేపర్ స్టేట్మెంట్ ఇవ్వకుండా తానే ఆదోని జిల్లా కోసం పోరాడినట్లు ఆదోని ప్రజల ముందు అబద్ధాలు చెప్పడం ఆదోని ఎమ్మెల్యే పార్థ సారథి గారికే చెల్లింది. ఆయన అబద్ధాలు విని ప్రజలు నవ్వకుంటున్నారనే విషయం ఎమ్మెల్యే గారికి తెలియదేమో!ఆదోని జిల్లాతో మాత్రమే ఆదోని ప్రాంత వెనుకబాటుతనం పోతుందనే ఉద్దేశంతో 2020 సంవత్సరం జూన్ లో నేను ఆదోని జిల్లా సమితి ఏర్పాటు చేసి అప్పటినుంచి ఎక్కడా ఉద్యమం ఆపకుండా ఆదోని జిల్లా కోసం వివిధ ప్రజా సంఘాలను కలుపుకుని నిజాయితీగా పోరాడుతున్నాను.ఆదోని జిల్లా డిమాండుతో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారుఖ్ షబ్లీ గారి సూచనల మేరకు అత్యంత వెనుకబడిన

**ఆదోని ప్రాంత ప్రజల సంక్షేమం కోసం**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారిని** , టిడిపి కేంద్ర కార్యాలయంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన నాయుడు గారిని ఆదోని జిల్లా ఏర్పాటు కోసం విజ్ఞప్తి చేసి బతిమాలి , రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు గారికీ విజ్ఞప్తి చేసినాము . తదనంతరం ఆదోని జిల్లా ఏర్పాటు పరిశీలన కోసం పెట్టించడం జరిగింది. ఇప్పుడు తగుదునమ్మ అంటూ ఆదోని జిల్లా ఉద్యమాన్ని దెబ్బతీసేందుకు ఎమ్మెల్యే గారు అబద్ధాలు వల్లే వేస్తూ ఉద్యమాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. పార్థసారథి మాయమాటలకు ఎవరూ మోసపోరని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక సారథ్యంలో ఆదోని ప్రాంత ప్రజలు, ప్రజాసంఘాలు అందరూ ఆదోని జిల్లా కోసం కంకణ బద్దులు అయి ఉన్నారు, ఐక్యంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఆదోని జిల్లా సాధించుకుంటామని అన్నారు . ఎమ్మెల్యే పార్థసారథి పాలన మొత్తం అబద్ధాలు ,మోసపు మాటలతోనే సరిపోయింది. ఆయన నిజంగా ఆదోనిని అభివృద్ధి చేసి ఉంటే గ్రామాల్లో వెళ్లి రోడ్లపై నిలబడిన మురికి నీళ్ళ పక్కన నిలబడి చెప్పాలని, ఇంకా వీలైతే ఖాళీ మంచి నీటి ట్యాంకుల ముందు నిలబడి ఈ విషయం ఒప్పుకోగలరా అని సవాలు విసురుతున్నాము ఎమ్మెల్యే పార్థసారథికి.ఆదోని మార్కెట్ యార్డులోవారాల తరబడి వేరుశనగలు కొనుగోలు చేయకుంటే అడిగే దిక్కు లేదు , చవరికి ప్రజాసంఘాల ఒత్తిడితో రైతులకు న్యాయం జరిగింది, మరి ఆదోని ప్రజల కోసం అంతగా ఆందోళన చెందే ఎమ్మెల్యే రైతులకోసం ఎందుకు నోరు తెరవలేదు, వ్యాపారులతో ఏమైనా ములాఖాతు అయ్యారా అని ప్రశ్నిస్తున్నాము. ఎంత సేపు తనకు టికెట్ ఇచ్చి గెలిపించిన తెలుగు దేశం పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర ముఖ్య మంత్రి



శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారి ప్రభుత్వాన్ని పరోక్షంగా కించపరచటం తప్ప కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నుంచి ఆదోని అభివృద్ధి కోసం రూపాయి కూడా తీసుకురాకపోవటం సిగ్గుచేటు. ఆవులిస్తే పేగులు లెక్క పెట్టేంత అవగాహన ఉన్న ఆదోని ఎమ్మెల్యే ప్రజల ముందు అబద్ధాలు చెప్పటం మానుకోవాలని నూర్ అహ్మద్ అన్నాడు

# పట్టణ కోశాధికారి గా నియమితులు అయిన విజయలక్ష్మి కి

**శుభాకాంక్షలు తెలిపిన దళిత బహుజనులు అభిమానులు**


**ప్రతీ ఒక్కరు ప్రాణం పెట్టి పార్టీ కోసం పనిచేయాలని విజయలక్ష్మి పిలుపు**

**దళిత బహుజనులు శ్రేయస్సే బి వి లక్ష్యం-విజయలక్ష్మి**

**అతి ప్రధాన మైన కోశాధికారి పదవి దళిత మహిళలలు కి ఇవ్వడం చరిత్ర లో తొలిసారి**

**ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన విజయలక్ష్మి మరియు దళిత బహుజనులు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 6** ఎమ్మిగనూరు నియోజకవర్గం నూతన పట్టణ కమిటీ లో అతి ప్రధాన కోశాధికారి పదవిని విజయలక్ష్మి కి ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం అని దళిత బహుజనులు తెలిపారు. శుక్రవారం విజయలక్ష్మి నివాసానికి అభిమానులు నాయకులు చేరుకొని బాణాసంచా తో భారీ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. విజయలక్ష్మి మాట్లాడుతూ ఇకపై ప్రతీ పల్లె వాడ వాడల తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలని ప్రాణం పెట్టి పార్టీ శ్రేయస్సు కు పని చేయాలనీ పిలుపు ఇచ్చారు. ఎక్కడ ఏ కార్యకర్తకు అపద వచ్చిన భయపడద్దు అని తెలిపారు. ఎమ్మెల్యే జయనాగేశ్వరెడ్డి నాయకత్వం ఒక ప్రత్యేకమైనది అని అసలసిసలైన పార్టీ పోరాట పటిమ గల నాయకుల ను పదవులలో నియామకం చేస్తున్నప్పుడే భవిష్యత్ లో పార్టీ పటిష్టత ఎలా ఉంటుందో అందరికి అర్థం అయింది అని విజయలక్ష్మి గారు తెలిపారు.పార్టీ చేసి ప్రతీ కార్యక్రమాన్ని పథకాలను ప్రజల్లోకి తీసుకోని వెళ్లడమే ధ్యేయంగా సైనికులు లాగా పని చేద్దాం అని పిలుపు ఇచ్చారు. దళిత బహుజనులకు పార్టీ పదవులలో సమూచిత స్థానం కల్పించడం అంటే అది బి వి కుటుంబం కె సాధ్యం అని తెలిపారు. పార్టీ కి ఎమ్మెల్యే గారికి నిబద్దులై పని చేస్తాం అని క్రమశిక్షణ తో మేలుగుతాం అని తెలిపారు. మహిళ లు శాలువా తో పూలమాలల తో సన్మానించారు.ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి గారికి ముఖ్య నాయకులు శేఖర్ అన్న గారికి సీనియర్ నాయకులకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.కార్యక్రమం లో పార్టీ అభిమానులు దళిత బహుజనులు మైనారిటీ లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడే అందరికీ మార్గదర్శి సీఐ వెంకట్రామిరెడ్డి

**ప్యాపిలి, సెప్టెంబర్ 06.** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా సంఘ నాయకులు తెలుగు విజయకుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సుబ్బు యాదవ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ వెంకట్రాం రెడ్డి , యువజన జాతీయ కాంగ్రెస్ నాయకులు నాగమతి యాదవ్ హాజరయ్యారు. ప్రారంభానికి ముందుగా ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో మండల విద్యాధికారి మహేశ్వర రెడ్డి,ఉపాధ్యాయులు సర్వోత్తమ రెడ్డి,అమీర్ బాషా,వెంకట నాయక్,విజయలక్ష్మి లు రక్త దానం చేశారు.అనంతరం జరిగిన సభలో సీఐ వెంకట్రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగ మధు యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడే అందరికీ మార్గదర్శి అని ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామంటే కారణం మా గురువులే అని,గురువులుగా పాఠశాలల్లో చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించాలని, లేకపోతే చాలా మంది విద్యార్థులు తప్పుదారి పడుతారని,ఎంతటి వాడి నైనా మార్చగలిగే శక్తి ఒక్క ఉపాధ్యాయులకు ఉందని అన్నారు.అనంతరం మండల విద్యాధికారులు మాట్లాడుతూ మా గురువుల వల్లనే మేము ఈ స్థాయిలో ఉన్నామని ఏ గురువైన తన శిష్యుడు తన కంటే ఉన్నత స్థానంలో ఉండటానికి ఇష్టపడతాడని అటువంటి గురువులని గుర్తించి ఈరోజు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యూ ఐ కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియచేశారు.అనంతరం ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తెలుగు విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ సంఘం బ్లాక్మెయిల్ రాజకీయాలకు దూరంగా ఉంటుందని, విద్యార్థుల సమస్యలపై మాత్రమే పోరాడుతుందని, ఉపాధ్యాయుల సలహాలు సూచనలు తీసుకుని పాఠశాలకు,విద్యార్థులకు కావలసిన అవసరాల కోసం పోరాటం చేస్తామని,ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకుని వాటిని కూడా ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యార్థి తప్పు చేస్తే దండించే హక్కు ఉపాధ్యాయులకు ఉండాలని కానీ విద్యాహక్కు చట్టం వచ్చాక ఉపాధ్యాయుడు విద్యార్థిని మందలించటానికి కూడా భయపడుతున్నాడని,ఒక విద్యార్థి సంఘం ఇలా ఇతర సంఘాలకు భిన్నంగా గురువులను గౌరవించడం అభినందనీయమని తమ సంఘాల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని యూటీఎఫ్ నాయకులు అబ్దుల్ లతీఫ్,ఏపీ టీ ఎఫ్ నాయకులు సాంబశివుడు,ఎస్టీయు నాయకులు వెంకట నాయక్ అన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సునీల్,మాబు, దాదా, రఫీ, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి





## టిడిపి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దేశాయ్ మాధవరావు వివిధ సమస్యలపై సీఈఓ నాసర్ రెడ్డికి ఫిర్యాదు వైసీపీ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని టిడిపి నాయకులు,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దేశాయ్ మాధవరావు తెలిపారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో నందవరం గ్రామాన్ని సందర్శించిన సీఈఓ నాసర్ రెడ్డికి

**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 6** నందవరం గ్రామంలో గల వివిధ సమస్యలపైన ఆయన ఫిర్యాదు చేశారు.ఎన్టీఆర్ కాలనీ ప్రజలకు మంచి నీటిని అందించాలన్న సంకల్పంతో గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు కాలనీలో బోర్ వేయించడం జరిగింది.ఆ బోరులో మూడు ఇంచుల నీరు రావడం జరిగింది.మోటర్ ను అమర్చి ఇంటింటికి తాగు నీరుని అందించాలన్న సమయంలో గ్రామంలో వైసీపీ ప్రభుత్వం కొలువుదీరింది.వారి నిర్లక్ష్యంతో మేము వేసిన బోరు ఇప్పటివరకు అలానే నిర్వీర్యంగా ఉందని తెలిపారు.వాటి మరమ్మతుల పనులను చేపట్టి ప్రజలకు నీరు అందేలా చూడాలని సీఈఓను ఆయన కోరారు.అనంతరం ఆయన దురరేంగా మారిన పార్కును చూపించారు.పచ్చని చెట్లను పెంచి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచి ఆరోగ్య సంరక్షణకై క ృషి చేయాలన్న సంకల్పంతో జయ నాగేశ్వరరెడ్డి పార్కును ఏర్పాటు చేయడం జరిగింది.ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగిందని వివరించారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్కు నాశనమైపోయింది.పశువులు మేయటానికి నీలయంగా తయారైందన్నారు.దాని అభివ ృద్ధికి సహకరించాలని సీఈఓను కోరారు.గ్రామ,మండల ప్రజలకు కూరగాయలను కొనుక్కోవడానికి,విక్రయించటానికి గతంలో టిడిపి హయంలో బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో తొమ్మిది లక్షల వ్యయంతో విలేజ్ మార్కెట్ ను నిర్మించాము.అది కూడా చివరి దశలో నిలిచిపోయింది.దాన్ని కూడా వైసిపి ప్రభుత్వం అలానే వదిలేసిందని ఆయనకు తెలిపారు.మార్కెట్ సదుపాయం లేక కూరగాయలు విక్రయించే వ్యక్తులు రోడ్లపై పెట్టి అమ్మకాలను నిర్వహిస్తున్నారు.దాని వలన శనివారం సొంత జరిగే సమయంలో ప్రజల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది.వాహనాల రాకపోకలతో దుమ్ము కూరగాయలపైన చేరి అపరిశుభ్రంగా తయారవుతున్నాయి.అలాంటి కూరగాయలు తినడం వలన ప్రజల ఆరోగ్యాలు పడవుతున్నాయని తెలిపారు.ప్రజల ఆరోగ్యాల ద ృష్ట్యా విలేజ్ మార్కెట్ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పుల్లయ్య,ఏవో క ృష?మూర్తి,ఏపీవో శ్రీనివాసులు,హౌసింగ్ ఏఈ వెంకటేష్,వీఆర్వో రామేశ్వరమ్మ,చాకలి శ్రీనివాసులు,రియాజ్ పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ, టీచర్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఆల్ మేవా,ఏపీ నంద్యాల జిల్లా, ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ మరియు టీచర్స్ డే సందరరేగా నిర్వహించిన "ప్రవక్త ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లం జీవితం - సమాజం పై ఆయన ప్రభావం" అను అంశంపై గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు ఇమ్రాన్ పాషా, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్.ముహమ్మద్ అఫీలీలైస్ ఆధ్వర్యంలో స్థానిక కే.ఎన్.ఎం. మునిసిపల్ హై స్కూల్, చాంద్ బాడ నందు ప్రధానోపాధ్యాయులు అసదుల్లా హుస్సైని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా జనాబ్ హాఫీజ్ ఇసాక్, మరియు మౌలానా అబ్దుల్లా రషాది పాల్గొన్నారు. ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియం 8 , 9,10 వ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలో కే ఎన్ఎం మున్సిపల్ హై స్కూల్, వైఎస్ఆర్ మున్సిపల్ హై స్కూల్, ములాన్ పేట మున్సిపల్ హై స్కూల్, టేక్కే మున్సిపల్ స్కూల్, మరియు ఖలీల్ సిద్ధికి హై స్కూల్ ల నుండి 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు.గెలుపొందిన 17మంది విద్యార్థులకు మొదటి, ద్వితీయ, త ృతీయ బహుమతులు మరియు 4 కన్సోలేషన్ బహుమతులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు మరియు మేమెంటో లు అందించడం జరిగింది. ముల్లాన్ పేట మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు అత్యధికంగా 8 మేమెంటో లను సాధించారు. ఈ సందరరేగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే గొప్ప వారి యొక్క జీవిత చరిత్రను పరిచయం చేయడం ద్వారా వారు సరైన దిశలో తమ జీవిత దిశను మలుచుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యావత్ మానవాళికి శాంతి మార్గాన్ని సహన ప్రవచనాలను చేకూర్చి మానవ మహోపకారిగా నిలిచారని, ఆయన సందేశం మన జీవితాలను రుజుమార్గంలో నడిపిస్తుందని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం నేటి సమాజంలో చాలా అవసరమని ఆల్ మేవా యొక్క కార్యక్రమాలను కొనియాడారు. తదనంతరం విద్యారంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులు హాఫీజ్ షోయబుజమాన్, హెడ్మాస్టర్, సలీంనగర్ మునిసిపల్ స్కూల్ మరియు ఎస్.టి. ఆలియా పీ ఎస్ హెచ్ఎం ఎర్రగుంట్ల, బండి ఆత్మకూరు మండలం గారిని ఆల్మేవ తరపున "ఉత్తమ ఉపాధ్యాయులుగా" శాలువ, మెమెంటో లతో ఘనంగా సన్మానించడం జరిగింది. పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ యావత్ మానవాళిని ఒకే తాటిపైకి తీసుకురావడానికి, ఒకే దైవత్వ సందేశాన్ని అందిస్తూ, అతి తక్కువ కాలంలోనే మానవాళికి ఉపయోగపడే ఎన్నో సంస్కరణలను మహాప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం చేపట్టారని ఆయన ప్రవక్త మాత్రమే అని ఆయన అల్లాహ్ యొక్క ఆజ్ఞలను అమలు చేస్తూ స్వయంగా ఆచరణ చేసి చూపుతూ ఒక నవ సమాజాన్ని తన జీవితంలో ఏర్పాటు చేశారని. 1500 సంవత్సరాల నుండి నేటి వరకు ఆయన ప్రభావం సమాజంపై ఎల్లవేళలా ఉన్నదని, ప్రవక్త అడుగుజాడలలో సాఫల్యం దాగి ఉన్నది తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం, ఆల్మేవ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ మొహమ్మద్ రఫీ, అమీరుద్దిన్, మొహమ్మద్ గౌస్, జాకీర్, మునీర్ అహ్మద్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ హై స్కూల్, ఉపాధ్యాయ బ ృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీస్ అధికారులు.



**పల్లె వెలుగు నంద్యాల.** రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలనే సదుద్దేశంతో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ సూచనలతో నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్ సబ్ డివిజన్ లో సంబంధిత పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ముఖ్యమైన కూడళ్లలో, రద్దీ ప్రదేశాలలో, స్కూలు మరియు కళాశాలలో, ఆటో స్టాండ్ ల వద్ద డ్రైవర్లకు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందరరేగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు తగిన సూచనలు, సలహాలు చేయడమైనది. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు ప్రజల పట్ల మర్యాదగాపూర్వకంగా మెలగాలని, మహిళలు చిన్నపిల్లల ప్రయాణికులపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పరిమితికి మించి ప్రజలను ఎక్కువ సంఖ్యలో ప్రమాదకరంగా తీసుకెళ్లకూడదని, ఆటోకు సంబంధించి ప్రతి ఒక్క రికార్డు కలిగి ఉండాలని, ముఖ్యంగా ఇన్సూరెన్స్, ఆర్ సి, ఆటో నడిపే వ్యక్తికి డ్రైవింగ్ లైసెన్సు వంటివి అన్నీ కూడా అప్డేట్ లో కలిగి ఉండాలి. మైనర్లు వాహనాలు నడపరాదని, మోటర్ వెహికల్ పై త్రిబుల్ రైడింగ్ చేయరాదని, ప్రజలందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని,ప్రస్తుతం అమలవుతున్న కొత్త మోటార్ వెహికల్ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది.



## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్ .



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ అడ్వకేట్ రామచంద్ర రావు ని నూతనంగా నియమితులైన ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . ఈ సందరరేగా డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రులు లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు . ఈ సందరరేగా మైనార్టీల అభివ ృద్ధికి క ృషి చేస్తానని పెద్దన సలహాలు పాటిస్తానని తెలిపారు . అనంతరం నంద్యాల పుర ప్రముఖులు డైరెక్టర్ మునియార్ ఖలీల్ అహ్మద్ ని ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు.



## మద్దతు ధర లేక ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఉల్లి రైతులు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉల్లి పంటకు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోయిన కర్నూలు జిల్లా రైతులు ఇద్దరు ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ విషాద ఘటన కర్నూలు జిల్లా, సి.బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలో చోటు చేసుకుంది. పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వెంకటేష్, నాయుడు అనే ఇద్దరు రైతులు ప్రస్తుతం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఐదెకరాల్లో ఉల్లి పంటను సాగు చేయగా, గిట్టుబాటు ధర రాకపోవడంతో పెట్టుబడులు కూడా వెనక్కి రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపానికి గురయ్యారు. ఈ ఘటనకు ముందు ఒక సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగారు. ఈ వీడియోలో రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ఉల్లి క్వింటాల్‌కు కనీసం రూ. 2000 మద్దతు ధర కల్పించాలని కోరారు. సమాచారం అందుకున్న వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, కర్నూలు ఇన్‌చార్జి ఎస్వీ మోహన్ రెడ్డి ఆసుపత్రికి చేరుకుని వెంకటేష్, నాయుడులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

## అమెరికా ట్రంప్ విధించిన 50% సుంకానికివ్యతిరేకంగా ధర్నాలు




**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 6** అమెరికా ట్రంప్ భారత్ దిగుమతులపై విధించిన 50% సు%శీ% కా నికి వ్యతిరేకంగా ఆదోనిలో శనివారం సిపిఐ నాయకులు ధర్నా చేపట్టారు సిపిఐ పట్టణ మండల కార్యదర్శి టి.వీరేష్ కల్లుబావిరాజు నాయకత్వంలో ఆదోని పట్టణంలో మున్సిపల్ మెయిన్ రోడ్డు నందు గల స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు రాష్ట్ర వామపక్ష పార్టీలు పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ గారు కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మన గౌడ్ గారు సిపిఐ పట్టణ మండల కార్యదర్శి లో టి వీరేష్ గారు కల్లుబావి రాజు మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందని కావ్య టెక్స్టైల్స్ గార్మెంట్స్ వంటి ఉత్పత్తులు తీవ్రంగా పడిపోయాయని దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40 శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుంచి అవుతున్నాయని వేట సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన కావ్య ఉత్పత్తులు ఎగుమతులు మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాలలోని రొయ్యలు చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు అలాగే గార్మెంట్ రంగంలో అనకాపల్లి శ్రీ సత్య సాయి గుంటూరు పల్నాడు వంటి జిల్లాలలోని ఫ్యాక్టరీలు స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి వెసులు వస్తోంది ఇందులో అత్యధిక మహిళా కార్మికులు కావడ గమనార్ధం మన ఎగమతులపై సుంకాన్ని పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పన్న పనులు లేకుండా తిరుమతలు చేసుకోవాలని రష్యా నుండి ఆయిల్ కొను గోలు ఆపాలని షరతులు పెడుతుందని కనుక అమెరికా టారింపుల పెంపుకువ్యతిరేకంగా నిరసన చేపట్టమన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రమేష్ కుమార్ ఏఐవైఎఫ్ అంజిత్ గౌడ్ రైతు సంఘం అధ్యక్షుడు ఎల్లప్ప గారు కౌలు రైతు సంఘం కార్యదర్శి సత్యనారాయణ గారు రామన్న తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలి..



**కోసిగి, సెప్టెంబర్ - 06 (పల్లె వెలుగు):** జిల్లా పంచాయతీ అధికారి కి సిఐటియు మండల కమిటీ వినతి కోసిగి మేజర్ పంచాయతీ లో పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు పీఎఫ్ సౌకర్యము, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ శనివారం కోసిగి కి వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ కి సిఐటియు కోసిగి మండల కమిటీ కన్వీనర్ రాముడు, వీరేశ్ లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కోసిగి మేజర్ పంచాయతీ కార్యాలయంలో 38 మంది కార్మికులు 15 సంవత్సరాల పైగా పనిచేస్తున్నారని వీరికి చాలీచాలని వేతనాలు తో జీవనం గడుపుతున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వీరికి పీఎఫ్ సౌకర్యం గాని ఇన్సూరెన్స్ సౌకర్యం గాని లేవు ఇప్పటికీ నలుగురు కార్మికుల అనారోగ్యంతో చనిపోయిన వీరికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సాయం అందలేదు వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదోని మంత్రలాయం మేజర్ పంచాయతీల్లో పంచాయతీ కార్మికులకు పీఎఫ్ సౌకర్యం అమలు చేస్తున్నారని కావున కోసిగి మేజర్ పంచాయతీలో పనిచేసే కార్మికులకు పిఎఫ్ సౌకర్యము అమలు చేయాలని వారు కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని పెరుగుతున్న ధరలకు కనుగుణంగా కార్మికుల వేతనాల పెంచాలని వారు జిల్లా అధికారికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఉచిత నేత్ర శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి - డాక్టర్ సౌమ్య రెడ్డి

**దొర్నిపాడు సెప్టెంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని ఆర్ఎంపీ వైద్యులు నాగేంద్ర తెలిపారు, ఈ సందరరేగా నాగేంద్ర మాట్లాడుతూ నంద్యాల ఉదయానంద్ హాస్పిటల్ డాక్టర్ల బ ృందం దొర్నిపాడు గ్రామంలోని అంకాలమ్మ గుడి నందు ఏర్పాటుచేసినఉచిత కంటి వైద్య శిబిరం నందు అన్ని పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ వైద్య శిబిరానికి నిపుణులైన కంటి వైద్య డాక్టర్లు సౌమ్య రెడ్డి వస్తున్నట్లు ఆయన తెలిపారు, కంటి శుక్లము, కంటిపొర ఉన్నవారికి ఆపరేషన్ , సత్వారంఉన్నవారికి కంటి అద్దములు ఇతరత్రా కంటి సమస్యలు ఉన్నవారికి ఈ శిబిరం నందు ఉచితంగా వైద్య పరీక్షలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉదయానంద్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## మూడు గ్రామాలలో యూరియా పంపిణీ



**దొర్నిపాడు సెప్టెంబర్ 6 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలం లోనీ %ఔ%. గోవిందిన్నె, గుండుపాపల,బుర్రారెడ్డిపల్లి గ్రామాలలో రైతులకు యూరియాను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు, ఈ సందరరేగా ఆమెమాట్లాడుతూ ,బుర్రారెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం పరిధి లోని రైతులకు 19.98 %వీం,ఔ%.గోవిందిన్నె రైతు సేవా కేంద్ర పరిధి లోని రైతులకు 11.97%వీం% గుండుపాపల రైతు సేవ కేంద్ర పరిధి లోని రైతులకు 11.97%వీం% యూరియా పంపిణీ చేయడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి వి.ప్రమీల తెలియజేశారు. యూరియా కొరతపై రైతులు ఎలాంటి అపోహలు పడవద్దని ప్రతి ఒక్క రైతుకు అందేలాస్తామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# యూరియా కొరతపై వైఎస్సార్సీపీ నిరసన, 9న ఆర్డీఓలకు వినతిపత్రాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో యూరియా, ఎరువుల కొరతపై వైఎస్సార్సీపీ మండిపడింది. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ నెల 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓలకు వినతిపత్రాలు సమర్పించనున్నట్లు వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. నంద్యాల బొమ్మల సత్రంలోని వీమార్ట్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లనున్నట్లు ఆయన చెప్పారు.

**బ్లాక్ మార్కెట్ ఆరోపణలు** వైఎస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ జడలు విప్పిందని ఆరోపించారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌కు కేటాయించాల్సిన యూరియాను ప్రైవేటు సంస్థలకు మళ్లించడం వల్లే ఈ సమస్య వచ్చిందని, దీని ద్వారా రూ. 250 నుంచి రూ. 300 కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. ఒక బస్తా యూరియా ధర రూ.270 ఉండగా, బ్లాక్ మార్కెట్‌లో రూ.450 నుంచి రూ.600 వరకు అమ్ముతున్నారని, ఈ సొమ్ము ఎవరి జేబులోకి వెళ్తోందని ప్రశ్నించారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని చెబుతుండగా, రైతులు మాత్రం ఎరువుల కోసం క్యూలలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులు పడుతున్న కష్టాలపై అచ్చెన్నాయుడు బఫే భోజనంతో పోల్చడం దారుణమని అన్నారు.

**గత ప్రభుత్వ విధానాలను విమర్శించిన కాటసాని** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం రైతులకు సహాయపడిన విధానాలను ఈ ప్రభుత్వం విస్మరించిందని కాటసాని అన్నారు. తమ ప్రభుత్వంలో ఆర్బీకేల ద్వారా ఎరువులను సరఫరా చేశామని, బయటి మార్కెట్ కంటే తక్కువ ధరకే అందించామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ విధానాలను పట్టించుకోవడం లేదని, రైతుల చెంతకే ఎరువులను చేర్చడంలో విఫలమైందని అన్నారు.

**ప్రభుత్వానికి వైఎస్సార్సీపీ డిమాండ్లు** ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ తరపున పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుంచారు: ఎరువుల కొరత లేకుండా రైతులకు వెంటనే పంపిణీ చేయాలి. బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించి, అక్రమ నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలి. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలి. వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

### విలేకరుల సమావేశం లో మాట్లాడుతున్న డిపిఓ..



**కోసిగి, సెప్టెంబర్ – 06 (పల్లె వెలుగు):** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని డిపిఓ (స్పెషల్ ఆఫీసర్) భాస్కర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, పాఠశాలలు, హాస్టల్, జగనన్న కాలనీ లను తనిఖీ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య లోపం, త్రాగునీరు వంటి సమస్యలపై తనిఖీ చేశారు. గ్రామంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో తిరుగుతూ సుడిగాలి పర్యటన చేశారు. పదవ అంగన్వాడీ కేంద్రంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం అంగన్వాడి టీచర్లు, మరియు ఆయాలతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజన పథకము, పాఠశాలలో త్రాగునీరు, స్టాక్ రిజిస్టర్లు, అటెండెన్స్ లు రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, అధికారుల పనితీరు, నెలకొన్న సమస్యల విషయమై పూర్తి సమాచారం తెలుసుకుని జిల్లా అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ పర్యటనలో భాగంగా మిగిలిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్. వేణుగోపాల్ , ఎంపీడీవో ఈశ్వరయ్య స్వామి, ఎంఈఓ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ మాలిక్, ఏపీఓ ఖాలిక్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ , నాయకులు ముత్తురెడ్డి , జక్కనగేని. వెంకటేశ్వర్లు , మాణిక్ రాజ్ , రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

## మాధవి నగర్‌లో గౌరు జనార్దన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరు యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూత్ ఫోర్స్ సభ్యులు కేక్ కట్ చేసి జనార్దన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో యశ్వంత్ రెడ్డి, కట్ట వెంకట రెడ్డి, మురళి రెడ్డి, ఈశ్వర్ నాయక్, మోహన్ గౌడ్, సయ్యద్ ఇబ్రహీం, అశోక్ నాయక్, రాఘవేంద్ర, శేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు. యువ నాయకుడికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి, ఆయన భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానవత్వం నిలిపిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

### గుర్తుతెలియని మృతదేహానికి చివరి వీడ్కోలు



**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** స్థానిక : ప్రొద్దుటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి ఐదు రోజులు బందువులు ఎవరు లేకపోవడంతో రూరల్ పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు సాయంత్రం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి,అహమ్మద్ హుస్సేన్, కుళాయి రెడ్డి,నవీన్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటాలక్షుమ్మ సుమన్ బాబు,ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచినఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము..82972 53484, 9182244150.

## మున్సిపల్ కార్యాలయంలో తప్పిన పెను ప్రమాదం

### ఆదోని మున్సిపల్ కార్యాలయంలో ప్రమాదం: పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటన



**ఆదోని, అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 6.** ఆదోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఉదయం అటుపట్టన సంఘటన చోటు చేసుకుంది. కార్యాలయ ఫస్ట్ ఫ్లోర్ మెట్ల పై పైకప్పు పెచ్చులు అకస్మాత్తుగా ఊడిపడడంతో భారీ శబ్దం వ్యాపించింది. ఆ శబ్దం విని కార్యాలయం సిబ్బంది అంతా భయాందోళనకు గురయ్యారు. అయితే ఈ ఘటన సమయంలో అదృష్టవశాత్తు ఎవరూ అక్కడ లేనటువంటిది. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, పైకప్పు పెచ్చులు పడిన వేళ ఒక్కసారిగా గట్టిపడసిన శబ్దం వినిపించింది. ఇది చూసి మొత్తం సిబ్బంది ప్రమాదభయంతో సంసిద్ధంగా స్పందించారు. ఏదైనా ప్రమాదం సంభవించకుండా జరిగినది అందరిని రిలీఫ్ కు గురిచేసింది. ప్రస్తుతానికి, పెచ్చులు ఎందుకు ఊడిపడాయో నిర్ధారించేందుకు భవన సాంకేతిక నిపుణులు పర్యవేక్షణలో స్థలానికి విచారణ చేపట్టారు. భవనం నిర్మాణ లోపాలు, వృద్ధాప్యం లేదా నిర్వహణ లో అసవధానత కారణమై ఉండొచ్చని ప్రాథమిక సమాచారం వస్తోంది. ప్రమాద సమయంలో కార్యాలయ కార్యకలాపాలు నిలిచిపోయినప్పటికీ, సమయోచిత చర్యలతో మరో ప్రమాదం తప్పించబడినట్లు అధికారులు పేర్కొన్నారు. భవన భద్రతపై అధికారులు మరింత దృష్టి సారిస్తూ, తక్షణ మరమ్మత్తులు చేపట్టనున్నారు. ఈ ఘటనకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ, "ప్రమాదం ప్రమాదకరంగా పరిణామాలకి దారి తీసే అవకాశం ఉండేది. భవనం తక్షణ సమీక్షలో ఉంది. అవసరమైన మరమ్మత్తులు నిర్వహించి భద్రత ప్రమాణాలు కట్టడి చేస్తాం" అని తెలియజేశారు. స్థానిక ప్రజల్లో భయభీతత కలిగిన నేపథ్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. ప్రజలు భద్రతను గౌరవిస్తూ, ప్రమాద సూచనలు పాటించాలన్న హితవాక్యాన్ని విస్తరించారు. ఈ సంఘటన తిరిగి మరింత జాగ్రత్తగా పని చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.

## నకిలీ ఎరువుల వ్యాపారిపై కేసు నమో

### పెద్ద తుంబలం ఎస్సై మహేష్ కుమార్.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 6** ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో నబీ ఎరువుల దుకాణంలో గత నెలలో పట్టుబడిన స్విక్ డి ఏ పి ఎరువు సంచులను నకిలీవని అనుమానంతో పంపించడం అయినది ల్యాబ్ పరీక్షల్లో నకిలీ ఎరువులని తేలింది కరా?టక నుంచి తెచ్చి ఈ నకిలీ ఎరువులను రైతులకు విక్రయిస్తున్నట్లు ఆదోని మండలం వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుకాణం యజమాని అయిన ఇలియాస్ పై ఫిర్యాదు చేయగా పెద్ద తుంబలం ఎస్సై మహేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## మహానందీశ్వరుని సేవలో ఎమ్మెల్యే వెంకటరాజు పూజలు



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను గోపాలపురం ఎమ్మెల్యే వెంకటరాజు దర్శించుకుని శనివారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఏఈఓ మధు, సూపర్డెంట్ సుబ్బారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన, పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఏఈవో ఎమ్మెల్యేను శేష వస్త్రంతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## హృదయ రోగాల మరణమృదంగం: పెరుగుతున్న గుండె జబ్బుల మరణాలు, తగ్గుతున్న ఆయుర్దాయం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** భారతదేశంలో గుండె జబ్బుల వల్ల సంభవిస్తున్న మరణాల సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పుడు సంపన్న దేశాలకే పరిమితమైన ఈ సమస్య ఇప్పుడు మన దేశంలోనూ ప్రధాన మరణానికి కారణమవుతోందని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించింది. దేశంలో సంభవించే మొత్తం మరణాలలో 31% గుండె జబ్బుల వల్లనే జరుగుతున్నాయని డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గతంలో అంటువ్యాధుల వల్ల మరణాలు ఎక్కువగా ఉండేవి. అయితే, పెరిగిన మౌలిక వసతులు, పారిశుధ్యం వంటి సౌకర్యాల వల్ల అంటువ్యాధులు కొంతవరకు తగ్గుముఖం పట్టాయి. కానీ, అదే సమయంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగాయని ఆయన అన్నారు.

**జీవనశైలి మార్పులు – ప్రధాన కారణాలు** డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం ఇప్పటికే 'డయాబెటిస్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్'గా మారిందని, 60% మంది భారతీయులు మధుమేహంతో బాధపడుతున్నారని ఒక సర్వే చెబుతోందని అన్నారు. భారతీయ ఆహారంలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండడం, శారీరక శ్రమ, క్రమబద్ధమైన వ్యాయామం లేకపోవడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. అంతేకాకుండా, అధిక ఒత్తిడి వల్ల రక్తపోటు పెరగడం, విపరీతంగా పెరిగిన ధూమపానం, మద్యపానం వంటి అలవాట్లు కూడా గుండె జబ్బులకు దారితీస్తున్నాయని చెప్పారు.

**ఆరోగ్య వ్యవస్థపై భారం**

మద్యపానం, ధూమపానం వంటి వాటిని ప్రభుత్వం ఆదాయ వనరులుగా చూస్తోందే తప్ప, వాటి వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న భారం గురించి ఆలోచించడం లేదని డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రొడక్టివిటీ తగ్గిపోతుందని, తక్కువ వయస్సులోనే ఎక్కువ మంది మరణించడం వలన దేశ ఉత్పాదక శక్తిపై ప్రభావం పడుతుందని ఆయన వివరించారు. భవిష్యత్తులో గుండె జబ్బులు, క్యాన్సర్ మరణాలు ఇంకా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతేకాకుండా, ఆసుపత్రిలో చేరడం వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లు, వైద్యపరమైన తప్పిదాల వల్ల సంభవించే 'అయాట్రోజెనిక్ డిసీజెస్' కూడా మరణాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో సగటు ఆయుర్దాయం 54 నుంచి 60 సంవత్సరాలు ఉండగా, మెరుగైన వైద్య సదుపాయాల వల్ల అది 68 నుంచి 72కు పెరిగిందని, అయితే గుండె జబ్బుల మరణాలు ఇలాగే పెరిగితే సగటు ఆయుర్దాయం మళ్ళీ తగ్గిపోయే ప్రమాదం ఉందని డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. డాక్టర్ చింతా ప్రభాకర్ రెడ్డి %మీా వీజష్ట్ర%గుండె మరియు ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కర్నూలు.

## ఘనంగా మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు....



**రుద్రవరం.పల్లె వెలుగు :** వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి 67వ జన్మదినవేడుకలు అంగరంగ వైభవంగా శనివారం జరిగాయి . మండల కేంద్రం రుద్రవరంలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు మరియు వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న కంబలూరు గ్రామానికి చెందినవైఎస్ఆర్ సిపి నాయకులు అభిమానులు గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యూత్ సభ్యులు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. పుట్టినరోజు వేడుకల్లో వైఎస్ఆర్ సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య.

### ఎస్సై మహమ్మద్ రఫీ.



**రుద్రవరం.పల్లె వెలుగు :** మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన జంగిటి నారాయణ (47) అనే రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండలం కోటకొండ గ్రామానికి చెందిన జంగిటి నారాయణ అతనికి ఉన్న 5 ఎకరాలు సొంత భూమి మరియు 4 ఎకరాల కౌలుభూమి సాగు చేస్తూ గత 2 సం.ల నుండి దిగుబడి సరిగా రాక పెట్టుబడుల నిమిత్తం రూ 20,00,000/- అప్పులు చేసి తీర్చలేక 28.08.2025 వ తేది మధ్యాహ్నం సుమారు 02.00 గంటలకు ఇంట్లో చనిపోవాలనే ఉద్దేశంతో గడ్డి మందు తాగి ఉండగా భార్య చూసి నంద్యాల ఉదయానంద ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక 04.09.2025 వ తేది నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా 05.09.2025 వ తేది రాత్రి 10.20 గంటలకు చనిపోయాడు అని అతని భార్య లక్ష్మీదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు



**గడివేముల. సెప్టెంబర్ 06 . (పల్లె వెలుగు ):** ఈగల్ ఐ.జీ.పి ఆ.కే. రవికృష? ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని గడివేముల మండలం కరిమద్దెల గ్రామంలోని జెడ్పి హైస్కూల్ నందు ఈ విద్యార్థులకు "డ్రగ్స్ వద్దు బ్రో" కార్యక్రమముని ప్రహించడమైనదిఈ కార్యక్రమములో మత్తు పదార్థాల వాడకంతో కలిగే శారీరక, మానసిక, సమస్యలను వివరించి, వాటిని వాడిన, కలిగిన, రవాణా చేసిన, కొనిన లేదా అమ్మిన వారికి చట్టంలో విధించే శిక్షలను వివరిస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని వారు చదువు పట్ల శ్రద్ధ చూపి మంచి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించడమైనది. ఈగల్ క్లబ్స్ ప్రతి స్కూల్ నందు ఏర్పాటు చేయాలని తెలిపి, ఈగల్ క్లబ్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియచేయడం అయినది. స్కూల్ ఆవరణంలో కానీ స్కూల్ కు 100 మీటర్ల దూరంలోపల ఏదైనా పొగాకు ఉత్పత్తులు అమ్మితే నేరమని మరియు వాటిని మైనర్లకు అమ్మిన, వారు తాగిన వాటికి గల శిక్షల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. స్కూలు చుట్టుపక్కల గాని, తమ గ్రామాలలో గాని ఏదైనా డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు సంబంధిత సమాచారం వున్న ఎడల ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మరియు 8977781972 వాట్స్ అప్ నెంబర్ కు తెలియచేయాలని సమాచారం తెలిపిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేయడమైనది. ఎల్సిడి నందు మత్తు పదార్థాల మీద తీసినటువంటి వీడియోలను అవగాహన కొరకు విద్యార్థులకు చూపించడం అయినది. స్కూలు అధ్యాపకులతో మరియు లోకల్ పోలీసు వారితో కలిసి స్కూల్ ఆవరణంలో 1972 టోల్ ఫ్రీ స్టిక్కర్స్ ని అతికించడమైనది. విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే పరిణామాలను వివరిస్తూ వాటికి దూరంగా ఉండాలని సూచించే కరపత్రాలను పంచడమైనది.



# ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటా కు 3వేల రూపాయల కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం

## కడప కలెక్టరేట్ వద్ద ఉల్లిగడ్డలు పెట్రోల్ పోసి తగలబెట్టి నిరసన ప్రభుత్వం ప్రకటించిన 1200 మద్దతు ధర ద గా చేయడమే కలెక్టరేట్ వద్ద ఉల్లి రైతుల ఆందోళనలో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

**కడప ఇన్చార్జి సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటా కు 3వేల రూపాయల కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తామని శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉల్లి రైతుల ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందరరేగా రైతులు ఉల్లిగడ్డలు పెట్రోల్ పోసి తగలబెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందరరేగా చంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉల్లి సాగు చేసే జిల్లాలలో కడప జిల్లా కూడా ప్రధానమైనది కడప జిల్లాలో దాదాపు పది వేల ఎకరాల ఉల్లి సాగు చేసినట్లు ప్రాథమిక సమాచారం అయితే ఉల్లి ధర ఎన్నడూ లేని విధంగా పూర్తిగా పడిపోయింది క్వింటా వెయ్యిరూపాల కూడా లేదు ప్రభుత్వం 1200 రూపాయలు ప్రకటించి కొనుగోలు చేస్తాము అంటున్నది 1200రూపాయలకు అమ్మితే కనీసం పెట్టుబడులు కూడా ఎల్లవు . ఉల్లి ఎకరం సాగు చేయడానికి సేద్యము విత్తనాలు ఎరువులు ,పురుగు మందులు ,వ్యవసాయ కూలీలు, వ్యవసాయ మూలధనం వ్యయం తోపాటు నాలుగు నెలల పాటు ఇంటిల్లిపాది కంటికి రెప్పలా చూసుకోవాలి. చీడలు , తెగులు, వైరస్ లు వాతావరణ ప్రభావాలను అన్నింటినీ అధిగమించి పంట దిగుబడి చేతికి వచ్చేదాకా ఎకరాకు దాదాపు 80 వేల దాకా ఖర్చు అవుతుంది ఒక్క ఎకరాకు 70 క్వింటాలు దిగుబడి వచ్చినా ప్రభుత్వం ప్రకటించిన 1200 రూపాయలకు అమ్మితే కనీసం పెట్టుబడులు కూడా రావు. ధర వచ్చేదాకా నిల్వ చేయడానికి కావలసిన చల్లని గిడ్డంగులు ( కోల్డ్ స్టోరేజ్) కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు . మరోవైపు మార్కెట్లో ధరలు అధికంగా ఉన్నాయి. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు వినియోగదారులు మధ్య ధరల వ్యత్యాసం నివారించేందుకు , చీకటి మార్కెట్ల నివారణకు రైతులు నష్టపోకుండా ఉండేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఆచరణ మాత్రం లేదు . రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం , ప్రభుత్వాలు తగినంత మద్దతు ధర కల్పించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దీన స్థితికి ప్రభుత్వాలు తీసుకువస్తున్నాయి . కావున ఉల్లి రైతులను ఆదుకోవడం కోసం డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు ప్రకారం కనీసం మద్దతు ధర క్వింటాకు 3000 రూపాయలు కేటాయించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేకపోతే భవిష్యత్తులో రైతులు చేయబోయే ఆందోళనకు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి పి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఎన్ వెంకట శివ, సి సుబ్రమణ్యం, కేసి బాదుల్లా, సురేష్, జి మద్దిలేటి, వెంకట్ రాముడు, శంకర్ నాయక్, భవాని శంకర్, నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు యానాలయ్య, బి సుబ్బారెడ్డి, ఎం సుబ్బరాయుడు, సాంబశివారెడ్డి మల్లికార్జున, భాగ్యలక్ష్మి, మునయ్య, రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అమర్నాథరెడ్డి, పి ప్రభాకర్, శివ నాగేంద్ర, వెంకటరెడ్డి, పకీరప్ప, శ్రీనివాసులు రెడ్డి, శివశంకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, ఈశ్వరయ్య, నాగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అభివందనములతో.,(గాలి చంద్ర ) జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా సమితి కడప.




# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అప్పటి జిల్లా విద్య శాఖ ఏడి ,మరియు డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి ఫాదర్ జాన్సన్ చెట్టూరి పై చర్యలు తీసుకోవాలి

## ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షుడు ఆర్ యున్ గొల్లపల్లి భాస్కర్ డిమాండ్
## ఆర్,సి,యం యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి....
## ఆర్,సి,యం స్కూల్స్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు కుమ్మక్కు అయ్యి అధ్యేచ్ఛగా అక్రమాలు...
## తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి...
## ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లె భాస్కర్ డిమాండ్

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** శనివారం ప్రొద్దుటూర్ నగరంలోని తాసిల్దార్ కార్యాలయం లోని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్ నెంబర్ 6/2022 ఆఫీస్ నందు విలేకరుల సమావేశంలో కడప జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లె భాస్కర్ మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా రోమన్ క్యాథలిక్ మిషన్(ఆర్,సి,యం ) యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాకుండా ఒక చోట భర్తీ చేయాల్సిన పోస్టులను మరొక చోట చెసిన ఈ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని ఈ సందరరేగా వారు డిమాండ్ చేశారు.

అంతేకాకుండా రోమన్ క్యాథలిక్ చర్చిలలో పనిచేస్తున్న ఫాదర్స్ కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులకు ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగం ఎలా ఇస్తారు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎవరైతే క్రిస్టియన్ మతాన్ని స్వీకరిస్తారో వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం కూడా జరిగింది కానీ ఫాదర్ జాన్సన్ సెట్టూరు గారు నిబంధనలు ఏమీ పాటించకుండా దొంగ ఎస్సీ సర్టిఫికెట్లు స ృష్టించి వారికి ఉద్యోగాలు ఇవ్వడం కూడా జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఆర్,సి,యం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ రోస్టర్ పాయింట్స్ పాటించకుండా. అదేవిధంగా ఆర్,సి,యం యాజమాన్యం ఇంకా భరితెగించి ఆర్జెడి, డి,ఈ,ఓ అనుమతులు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, ఆర్సీఎం యాజమాన్యం రోస్టర్ పాయింట్లను, పాఠశాలలను, ప్రాంతాన్ని తారు మారు చేసి ఇష్టం వచ్చి నట్లు బద్వేల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళా అభ్యర్థులు దొంగ క్యాస్ట్ సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చారు. మైదుకూరు మండలం కనిగిరి లో ఇవ్వాల్సిన పోస్టులను కడపలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో ఇక్కడివి అక్కడ అన్నట్లు ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్ లు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన పోస్టులను భేకతారు చేస్తూ కడప, మైదుకూరు, పోరుమామిళ్ల ఇలా చాలా మండల ఏంఈఓ ల తో ఆర్,సి,యం యాజమాన్యం కుమ్మకు అయ్యి ఖజాన శాఖ వారిని కూడా బోల్తా కొట్టించి జీతాలు తీసుకుంటున్నారు.



ఇలా ప్రభుత్వం ఒక చోట పోస్టుల భర్తీ కి అనుమతులు ఇస్తే, ఆర్,సి,యం యాజమాన్యం మరొకచోట తమకు ఇష్టం వచ్చిన వారికి పోస్టులను ఇచ్చి ఏద్దేచ్చాగా అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి పైన విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు పంపాలని డిమాండ్ చేశారు. అంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించ్చారు... అదేవిధంగా గతంలో పని చేసినటువంటి కడప జిల్లా విద్యాశాఖ ఏడి మునీర్ ఖాన్,కడప డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి ఇద్దరు పరీక్షలకు హాజరైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలించకుండా బీసీ డీ, బిసి బి, బి సి ఎ, వంటి కన్వర్టెడ్ క్రిస్టియన్ పోస్టులను దొంగ కాస్ట్ సర్టిఫికెట్ తయారు చేపించి పోస్టులను డబ్బులకు అమ్ముకున్న ఆర్,సి,యం డీ,జీ,యం జాన్సన్ చెట్టూరు మరియు అతనికి సహకరించినటువంటి విద్యాశాఖ అధికారులపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించాలని ఈ సందరరేగా వారు హెచ్చరించారు లేనిపక్షంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ వేసి జిల్లా వ్యాప్తంగా వున్న ఆర్,సి,యం స్కూల్ ముట్టడి చేస్తామని ఈ సందరరేగా వారు తెలియజేశారు అలాగే ఈ విషయాన్ని, విద్యాశాఖ మంత్రి ద ృష్టికి మరియు డిప్యూటీ సీఎం గారి ద ృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పర్లపాడు చిన్నయ్య డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్ సిఎం ఎయిడెడ్ పోస్టుల్లో జాయినింగ్ ఆర్డర్స్ తారుమారు చేసిన జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## ఆర్జెడి,డిఈఓల అక్రమాల పై విచారణ చేయాలి
## కోర్ట్ ఆర్డర్ ను తప్పుదోవ పట్టించిన ఆర్ సిఎం యాజమాన్యం విద్యాశాఖ అధికారులు
## పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్ యు, ఏఐఎస్ బి, పిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన

**కడప ఇన్చార్జి సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** కడప జిల్లా ఆర్ సిఎం దయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని బాధ్యులైన విద్యాశాఖ అధికారులు,ఆర్ సీఎం యాజమాన్యం జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసులు నమోదు కోరతూ శనివారం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్ యు, ఏఐఎస్ బి, పియస్ యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా




**అంకన్న, సుబ్బారాయుడు, జయవర్ధన్ లు మాట్లాడుతూ..**

**2023- 24 గత విద్యా సంవత్సరంలో** ఆర్ సిఎం దయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా తీసుకుంటున్నారని లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందిని, పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు అనురాధ, మీనాక్షి,రాజగోపాల్ రెడ్డి, ఆర్జెడి శామ్యూల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్ సిఎం పాఠశాలల యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆరు మండలాల్లోని విద్యా శాఖ అధికారులు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను పక్కనపెట్టి ఆర్.సి.యం దయాసిస్ వారు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ తో జీతాలు చేస్తూ విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదని,వారి సర్వీస్ రిజిస్ట్రార్ లను తనిఖీ చేసి సమగ్ర విచారణ చేసి తప్పుడు పద్ధతిలో జీతాలు చేస్తున్న విద్యాశాఖధికారులు పై చర్యలు తీసుకొని విద్యార్థులకు రోస్టర్ ప్రకారం ఏ పాఠశాలలో అయితే జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు ఆ పాఠశాలలో తరగతులు బోధించి విద్యాభివ ృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్,పిఎస్ యు జిల్లా కన్వీనర్ గోపి,పిడియస్ యు నగర నాయకుడు కార్తీక్, సురేంద్ర,సుదీర్, మహేష్, ఖలీల్,ఇంతియాజ్, మనోహర్,వెంకటేష్,శ్రీనివాసులు రెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు.

# పెసరవాయి ప్రైమరీ స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...




నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలోగల పెసరవయి గ్రామంలో ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ఎంఈఓ 1 సుబ్బరామిరెడ్డి 2. రాజేంద్రప్రసాద్, గ్రామ టిడిపి నాయకురాలు ఒడ్డు లక్ష్మీదేవి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మాట్లాడుతూ గ్రామంలో స్కూలు చాలా బాగున్నదిని సంతోషపడ్డారు అదేవిధంగా పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పి విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు.విద్యార్థులను వారికి అందిస్తున్న ఆహారాన్ని( భోజనాన్ని) పరిశీలించి సంతోషం వ్యక్తపరిచారు,తదనంతరం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న మండల పరిషత్ స్కూల్ను పరిశీలించి వాటి యొక్క మరమ్మత్తుల గురించి పరిశీలన చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సిరుప విజయ భాస్కర్ రెడ్డి, విద్యార్థులకు తన వంతుకారంతో కాఫీ రైటింగ్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన డాక్టర్ రాధాక ృష?య్య, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, రాజేష్ యాదవ్, బాలాజీ సింగ్, బి.పాపారావు, మాద్యాన భోజన కార్మికులు నాగ స్వప్న, తెలుగు కాశమ్మ పాల్గొన్నారు..

# పేరుకే 50 పడకల ఆసుపత్రి .
## ఆక్సిజన్ లేదు వెళ్లిపో అని బెదిరింపు



**పోరుమామిళ్ల సెప్టెంబర్ 6 (పల్లె వెలుగు)** డాక్టర్ రవి పేరుకే 50 పడగల ఆసుపత్రి ఇక్కడ మాత్రం ఆక్సిజన్ ఉండదు డాక్టర్లు సరిగా ఉండరు అని ప్రజలు వాపోతున్నారు పోరమామిళ్ల 50 పడకల ఆసుపత్రి ఎప్పుడు అభివ ృద్ధి చెందుతుందో తెలియదని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది దీనిని అభివ ృద్ధి చేయాలని నాలుగు మండలాలు ఇక్కడ పోరుమామిళ్ల, కాసినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల ప్రజలు ప్రతినిత్యం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూ ఉంటారు కానీ ఇక్కడ చూస్తే డాక్టర్లు తక్కువ ఆక్సిజన్ సిలిండర్లు ఉండవు మందులు ఉండవు రక్త పరీక్షలు చేయరు స్కానింగ్ తీయరు గైనకాలజిస్ట్ డాక్టర్ ఉండరు మరి ఎందుకో గాని ఉన్నతాధికారులు దీనినీ గురించి పట్టించుకునే దాఖలాలు లేవు ఇప్పటికైనా ప్రజలందరూ కోరుకునే విధంగా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీర్చిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ఎరువుల దుకాణాలపై దాడులు



**పల్లె వెలుగు కోసిగి:** కోసిగి మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాలపై శనివారం దాడులు నిర్వహించారు.ఇందులో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కోసిగిలోని పలు ఎరువుల దుకాణాలను కోసిగి సి.ఐ మంజునాథ్, ఎస్.ఐ హనుమంత రెడ్డి, మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ వరప్రసాద్ తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఎరువుల దుకాణాలలోని యూరియా స్టాకు,సేల్స్ వివరాలను చెక్ చేసి,ప్రస్తుతం యూరియా కొరత వున్నందున ఎరువుల దుకాణదారులు యూరియా ను ఎక్కువ రేటుకు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన, వ్యవసాయేతరులకు అమ్మిన, ఇతర రాష్ట్రాలకు తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. యూరియా అమ్మకాలకు సంబంధించి రికార్డు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు..



# గిట్టుబాటు ధర కోసం కర్నూలులో ఉల్లి రైతుల ధర్నా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఉల్లికి సరైన గిట్టుబాటు ధర లేకపోవడం, మార్కెట్ యార్డ్‌లో కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఆగ్రహించిన ఉల్లి రైతులు కర్నూలులోని కొత్త బస్టాండ్ వద్ద రోడ్డుపై ధర్నాకు దిగారు. రైతులకు మద్దతుగా వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందరరేగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ రూ. 1,200 మద్దతు ధర రైతుల కోత, రవాణా ఖర్చులకు కూడా సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు భారీగా ఉల్లి పంటను మార్కెట్ యార్డ్‌కు తీసుకొచ్చినా, కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు అయోమయానికి గురయ్యారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మార్కెట్‌కు వచ్చిన రైతుల నుంచి ఉల్లిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రోడ్డుపైనే నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. రైతుల నిరసన నేపథ్యంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి, జాయింట్ కలెక్టర్ నవ్య ధర్నా వద్దకు చేరుకుని రైతులతో మాట్లాడారు. రైతులు తెచ్చిన ఉల్లి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల హామీతో రైతులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంలో వై. వి. యు.విద్యార్థులు

## పరిష్కారంలో వైవియూ అధికారుల వైఫల్యం వైవీయూ అధికారుల తీరుపై నిరసన తెలిపిన విద్యార్థులు

కడప ఇన్చార్జి సెప్టెంబర్ 6 పల్లె వెలుగు యోగి వేమన విశ్వవిద్యాలయంలో పలు సమస్యలపై టీఎన్ఎస్ఎఫ్, ఆర్ఎస్ఎఫ్ వైవీయూ ఆధ్వర్యంలో మెయిన్ గేటు వద్ద విద్యార్థులు నిరసన తెలపడం జరిగింది. విద్యార్థుల నిరసనకు సంఘీభావం తెలిపిన ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డి. యం.ఓబులేసు యాదవ్ విశ్వవిద్యాలయం సమస్యలకు నిలయంగా మారిందని అనేక దఫాలుగా అధికారులకు సమస్యలు విన్నవించిన పట్టీ పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గమన్నారు ఒక హాస్టల్ విద్యార్థిని సంవత్సరం రోజులు హాస్టల్ కి వెళ్లకపోతే మెస్ ఫీజు ఎలా కడతారని ప్రశ్నించారు. విద్యార్థులు అనారోగ్యం సమస్యతోనో, ఇతర కారణాల రీత్యా ఒక్క రోజు సెలవు పెడితే 3 రోజులు హాస్టల్ కి సెలవు పెట్టాలన్న అధికారులు. విద్యార్థులకు మందులు తెప్పించకపోవడంతో ఎంతో మంది విద్యార్థులు సొంత ఖర్చులతో కడపకు వెళ్లి చికిత్స చేయించుకోవడం జరుగుతుంది. పాములు, తేళ్లు విద్యార్థినిల వసతి గృహాల్లో స్వైర విహారం చేస్తున్న విద్యార్థులకు కాటు వేసిన ప్రాథమిక చికిత్స చేయడానికి మందులు అందుబాటులో లేకపోవడం కారణంగా రిమ్స్ ఇతర ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లాల్సిన దయనీయమైన పరిస్థితి ఏర్పడిందన్నారు అడవి పందులు దాడి చేస్తున్నాయని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు కరెంట్ సమస్య, స్ట్రీట్ లైట్, నీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ సమస్యను గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాకపోవడంతో విద్యార్థులు తరగతులు బహిష్కరించి ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలిపారు. అలాగే వసతి గృహాల్లో భోజన పదార్థాలు నాణ్యత, వైఫై సదుపాయం మెరుగుపరచాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని ఆర్ ఎస్ ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు హెచ్చరిక ఆందోళన వద్దకు రిజిస్ట్రార్ పద్మ, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు విద్యార్థుల వద్దకు చేరుకొని సమస్యల పత్రం స్వీకరించి 10 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ వైవీయూ అధ్యక్షుడు భరత్ సింహ, ఆర్ఎస్ఎఫ్ వైవీయు అధ్యక్షులు కే నరసింహుడు నాయకులు కిషోర్, గంగన్న, సాయి రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నానో యూరియా డిఏపి వాడండి,

## ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయండి, సర్వసభ్య సమావేశంలో అధికారులు.



శివ్వెంల : పల్లె వెలుగు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి రైతన్నలు నానో యూరియా, నానో డి ఏ పి వాడాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం అధ్యక్షతన జరిగిన సమావేశానికి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా కొరత డి ఏ పి అధిక ధర ఉన్నందున నానో యూరియా డి ఏ పి వాడితే అధిక పెట్టుబడులను అరికట్టవచ్చని రైతులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన స్వామిత్వ, కౌశాలం ఇతర సర్వేలను సకాలంలో పూర్తి చేసేందుకు గ్రామపంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షం వచ్చిన నిలిచి ఉంటున్నదని తద్వారా విద్యార్థులు మహిళలు ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఇఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ సమావేశంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ దృష్టికి తీసుకువచ్చారు. [illegible] ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను అధికారులు పంపిణీ చేయాలని డ్రైనేజీ సమస్యలను అధిగమించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ శ్రీ, డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్, ఇతర మండల గ్రామ స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి బాల గణనాథుడు.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 6, పల్లె వెలుగు శ్రీరాంపూర్ లోని భగత్ సింగ్ నగర్ లో వినాయక చవితి రోజున ఏరియాలోని పిల్లలు ఎంతో భక్తిశ్రద్ధలతో%ఎ మట్టి ప్రతిమతో బాల గణనాథుడిని ప్రతిష్టించారు. నాటి నుండి తొమ్మిది రోజులపాటు బాల గణనాథుడికి అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ ప్రాంత ప్రజలు, మహిళలు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ, దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. నిమజ్జనం వేళ కాలనీలోని పిల్లలతో పాటు ప్రజలు, మహిళలు బండి పైన బాల గణనాథుడిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పిల్లలందరూ కలిసి మట్టి ప్రతిమతో బాల గణనాథుడి విగ్రహ ఏర్పాటును పలువురు ప్రశంసించారు.

# కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టుల భర్తీ

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా పర్యవేక్షణ అధికారి అవినాష్ కుమార్ అరిశె.

ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 6, పల్లె వెలుగు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వైద్యుల పోస్టుల భర్తీ చేయనున్నట్లు తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా పర్యవేక్షణ అధికారి అవినాష్ కుమార్ అరిశె శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలోని సామాజిక ఆస్పత్రులు సిర్పూర్ టౌన్, బెజ్జూర్, కాగజ్నగర్, తిర్యాని, వాంకిడి, జైనూర్ లో ఉన్న కాస్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్, పీడియాట్రిక్, జనరల్ మెడిసిన్, జనరల్ డ్యూటీ డాక్టర్ పోస్టులు కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. దీనికిగాను అభ్యర్థులకు ఈనెల 11న ఉదయం 10:30 గంటలకు వాక్-ఇన్ -ఇంటర్వ్యూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రములతో నేరుగా ఇంటర్వ్యూకి హాజరు కావాలని కోరినారు. స్పెషలిస్ట్ డాక్టర్లకు రూ.1 లక్ష, జనరల్ డాక్టర్లకు రూ.52351/- వేతనము చెల్లించనున్నారన్నారు.



# జీఎస్టీ స్లాబ్ లను తగ్గించి..దేశ ప్రజలకు ముందే పండుగ వాతావరణాన్ని కల్పించిన మోడీ

## -బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి

## -మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న భాజపా శ్రేణులు



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్ 06 దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలపై ఆర్థిక భారాన్ని మరింత తగ్గించేందుకు జీఎస్టీ స్లాబ్ లను భారీగా తగ్గించి దేశ ప్రజలకు ముందే దీపావళి పండుగ వాతావరణాన్ని కల్పించారని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి అన్నారు. దేశ ప్రజల ఆరోగ్యం, భద్రత, మధ్యతరగతి కుటుంబాలకు లబ్ది చేకూర్చేలా జీఎస్టీలో తీసుకొచ్చిన మార్పులను స్వాగతిస్తూ..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో భాజపా శ్రేణులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి%ఎ% బిజెపి రాష్ట్ర నాయకులు చెవ్వ శేషగిరి ప్రజలను, కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ దేశాన్ని ప్రపంచంలోనే వికసిత్ భారత్ గా మార్చే క్రమంలో ప్రధాని నరేంద్ర మోడీకి మంచి ఆయురారోగ్యాలు భగవంతుడు ప్రసాదించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో భారత దేశ అభివృద్ధి, దేశానికి వస్తున్న పేరు ప్రతిష్టలు చూసి అగ్రరాజ్యమే వణికిపోతుందన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారన్నారు. భారతదేశానికి వివిధ దేశాల నుండి వస్తున్న మద్దత్, ఆదరణను చూసి అమెరికా వంటి దేశాలు కూడా ఈర్ష్య పడుతున్నాయన్నారు. మన దేశ కీర్తిని ప్రపంచ నలుమూలల వెంచుతున్న మన ప్రధాని నరేంద్ర మోడీకి దేశ ప్రజల అండదండలు మెండుగా ఉన్నాయన్నారు. జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో వ్యాపారస్తులకు, ఆరోగ్య పరికరాల కొనుగోలు అమ్మకం దారులకు, మధ్యతరగతి ప్రజలకు చాలా లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి కుమ్మరి లచ్చమ్మ సారయ్య, దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్, జిల్లా నాయకులు పోతుగంటి సాయిలు, మండల ప్రధాన కార్యదర్శులు బండారి శ్రీనివాస్ అరికొంతపు కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు రాస భిక్షపతి మండల కోశాధికారి వంగరవి మండల కార్యదర్శి పులి భాస్కర్ రెడ్డి చిలక మారి రాజేంద్రప్రసాద్, బూత్ అధ్యక్షులు పొడి శెట్టి రవి, సామల తిరుపతిరెడ్డి రేవల శ్రీనివాస్ మధుకర్ ముక్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తిలో కొడుకు చేతిలో హత్యకు గురైన తండ్రి

## బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి సెప్టెంబర్ 06 , పల్లెవెలుగు దినపత్రిక : కల్వకుర్తిలో పట్టణానికి చెందిన బాలయ్య కొడుకు చేతిలో హత్యకు గురైన బాలయ్య కుటుంబ సభ్యులను ప్రభుత్వ హాస్పిటల్ లో పరామర్శించిన మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు అనంతరం బాలయ్య భార్యను కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్య పరచ్చని అని అన్నారు అదేవిధంగా అనంతరం హాస్పిటల్లో సందర్శించారు వివిధ గ్రామాలకు చెందిన పాముకాటు గురైన చికిత్స పొందుతున్న యువకులను పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్త చూసుకోవాలని అదేవిధంగా డాక్టర్లను మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్లను సూచించారు అదేవిధంగా ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మీడియాతో మాట్లాడుతూ ఈ సమాజంలో ఇలాంటి సంఘటనలు ఇలాంటి ఘోరాలు చాలా ఎక్కువ అయ్యాయి దయచేసి కుటుంబ సభ్యులు ఒక్కసారి ఆలోచించండి ఇలాంటి సంఘటనలు చేసేటప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాటన్ మిల్ యూనియన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బావుల్ల మధు మార్కెట్ మాజీ చైర్మన్ బాలయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.




మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 6, పల్లె వెలుగు వయోవృద్ధుల సంరక్షణ, సంక్షేమంపై చేసే కేసులను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరెంట్స్, సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్ట్ - 2007, రాష్ట్ర నియమావళి 2011 ప్రకారం ఇకపై వయోవృద్ధుల సంరక్షణ సంక్షేమం కోసం దాఖలు చేసే కేసులు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టమ్ (టి.ఎస్.సి.ఎం.సి.ఎం.ఎస్.) ఆన్లైన్ పోర్టల్ ద్వారా / మీసేవ కేంద్రాల ద్వారా దాఖలు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఆఫ్లైన్ లో కేసులు దాఖలు చేసే విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిందని, ఈ నేపథ్యంలో టి.ఎస్.సి. ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు తమ హక్కులను రక్షించుకోవడానికి, సమస్య పరిష్కారం కోసం పోర్టల్ వేదికను వినియోగించుకోవాలని తెలిపారు.

# గణేష్ నిమజ్జనంలో 108 అత్యవసర సేవలు

## మేడ్చల్- హైద్రాబాద్ జిల్లాల ప్రోగ్రాం మానేజర్ భూమా నాగేందర్



సెప్టెంబర్ 6 పల్లె వెలుగు దినపత్రిక. గణేష్ నిమజ్జనం సందర్భంగా నిమజ్జన ప్రాంతాలలో 108 అత్యవసర సేవలు అందిస్తున్నాం అని మేడ్చల్ మరియు హైద్రాబాద్ జిల్లాల ప్రోగ్రామ్ మానేజర్ భూమా నాగేందర్ గారు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం సందర్భంగా 108 ఎమర్జెన్సీ అంబులెన్స్ సేవలను నిమజ్జన ప్రాంతాలలో మేడ్చల్ జిల్లా లో మరియు హైద్రాబాద్ జిల్లాలలో 40 ప్రాంతాలలో నిరంతరాయంగా 108 అత్యవసర సేవలు అందిస్తున్నాం అని ఆయన ప్రకటించారు, ఈ నెల 6వ తారీకు, 7వ తారీకు, మరియు 08వ తారీకు వరకు నిమజ్జోత్సవాలు ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయి అని గవర్నమెంట్ వారి ఆదేశానుసారంగా ఈ అంబులెన్స్ సేవలను నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాటు చేసాము అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా 108 సిబ్బంది పాల్గొన్నారు

# ముఖరామ్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.

## హిందూ ఉత్సవ సమితి మంచిర్యాల.




మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 6, పల్లె వెలుగు ఈరోజు మంచిర్యాల పట్టణంలోని ముఖరం చౌరస్తాలో గణేష్ నవరాత్రుల సందర్భంగా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణనాథులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటుచేసిన మండపం వద్ద మంచిర్యాల పట్టణంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గౌరవనీయులు మంచిర్యాల జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముకేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి రవీందర్, హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని సనతన ధర్మం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు.



# తెలంగాణ ఆడబిడ్డలకు రేవంతన్న కానుకగా ఇందిరమ్మ చీరలు పంపిణీ..

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 06 , పల్లెవెలుగు దినపత్రిక: తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళకు రెండు ఇందిరమ్మ చీరలు అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం..గత ప్రభుత్వంలా నాసిరకం చీరలు కాకుండా ఒక్కొక్కటి ?800 విలువ గల రెండు నాణ్యమైన చీరలు అందించనున్న ప్రజాప్రభుత్వం.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సెప్టెంబర్ 22 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల చీరల పంపిణీ.ఈ పథకం ద్వారా 6000మందికి పైగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించి,తెలంగాణ చేనేత రంగాన్ని కాపాడుతున్న రేవంతన్న సర్కార్.. పండుగ పూట ఆడబిడ్డల కండ్లల్లో సంతోషం నింపుతున్న ప్రజాప్రభుత్వం.



# 8వ తేదీన కలెక్టరేట్ ముట్టడి

## మొగుళ్లపల్లి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి రేణుకుంట్ల సంపత్ మాదిగ



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి సెప్టెంబర్06 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట మరియు మొట్లపల్లి గ్రామాలలో వ్యవస్థాపక అధ్యక్షులుపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 8న పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాధర్నా విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ రేణుకుంట్ల సంపత్ మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు మరియు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 8న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని మొగుళ్లపల్లి మండలం లోని అన్ని గ్రామాలలోని పెన్షన్ దారులు మహా ధర్నాను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో %ఏ =ా ా% మండల సీనియర్ నాయకులు నిమ్మల భద్రయ్య, మంగళపెల్లి శ్రీనివాస్,మండల నాయకులు జీడీ సంపత్ రొంటాల రాజ్ కుమార్ నేర్పటి శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు

## ఘనంగా గణనాధునికి వీడ్కోలు పలుకుతున్న వినాయక భక్తబృందం

### వినాయక లడ్డును దక్కించుకున్న కొమ్ము భాస్కర్



**వెల్దండ సెప్టెంబర్ 06, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండలోని బొల్లంపల్లి(చల్లపల్లి) గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక భక్త బృందం వారు కోలాట భజన పాటలతో, ఉట్ల కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పకాడి. రామాంజనేయులు పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధిని ఆశీస్సులు ఊరందరి ప్రజలకు ఆశీస్సులు ఉండాలని కోరారు.



**ధూమ్ ధామ్ గా చల్లపల్లి లడ్డువేలం** బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో గణనాధుని లడ్డువేలం ఘనంగా నిర్వహించారు. రసవత్తరంగా సాగిన ఈ వేలంపాటలో ఇదే గ్రామానికి చెందిన కొమ్ము .భాస్కర్ 40 వేల రూపాయలకు లడ్డును దక్కించుకోవడం జరిగింది. లడ్డు దక్కించుకున్న భాస్కర్ కుటుంబ సభ్యుల పైన శరణాదిని ఆశీస్సులు ఉండాలని గణేష్ భక్త బృందం వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కొమ్ము శివకుమార్, పకాడి.విజయ్, పడాల వెంకటేష్, కొమ్ము రవి, పోలే శివకుమార్, పకాడీ శ్రీశైలం పకాడి. కృష?య్య, అంజయ్య, పోలే అంజయ్య, యువ నాయకులు కొమ్ము .భాస్కర్, మనోహర్, ఈశ్వర్, కొమ్ము మధు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాజీపేట:.వృద్ధురాలిపై కోతుల దాడి



**నాగర్కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 06 పల్లె వెలుగు దినపత్రిక:** తిమ్మాజీపేట మండలం చేగుంట గ్రామంలో కోతుల బెడద పెరిగిపోతోంది.శనివారం వృద్ధురాలు గడ్డం బాలకృష?మ్మ ఇంట్లోకి దూసుకువచ్చిన 15 కోతులు ఆమెపై దాడి చేశాయి. గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించారు.గ్రామస్థులు మాట్లాడుతూ..కోతుల భయం కారణంగా రాత్రిళ్లు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ఎప్పుడెప్పుడు దాడి చేస్తాయో తెలియక భయాందోళన చెందుతున్నామన్నారు.కోతుల సమస్యను తక్షణం పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.

## రోడ్డు నిర్మాణ గుంతలో పడి వ్యక్తి మృతి



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 పల్లెవెలుగు** వినాయకుడి నిమజ్జనంలో బ్యాండ్ మోగించడానికి వచ్చి రోడ్డు నిర్మాణం కోసం తీసిన గుంతలో పడి గార అంజన్న(54) అనే వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బ్రాహ్మణపల్లి లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బ్రాహ్మణపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం శోభాయాత్రలో బ్యాండ్ మోగించడానికి వాజేడు మండలం ధర్మారం నుంచి నలుగురు మిత్రులు కలిసి వచ్చారు. ఈ క్రమంలో నిమజ్జనం ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు నిర్మాణం కోసం మట్టి తీసిన గుంతలో ఇటీవల పడ్డ వర్షాలకు నిండి ఉండటంతో అంజన్న మద్యం మత్తులో గుంతలో పడి మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామా చేసి మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

### ఎస్ఐ కురుమూర్తి



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 06 , పల్లెవెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో వెల్దండ ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వ్యక్తిగత వివరాలు బ్యాంకు లావాదేవీల వివరాలు ఇతరులతో పంచుకోరాదని అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయరాదని చక్కగా చదువుకొని సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కోడం. భాస్కర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ రీనా పాంచాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అనిల్, రాహుల్, పర్వీన్, సుధీర్, అవనీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దండ ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ దైవసహాయం..



**వెల్దండ సెప్టెంబర్ 06 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని శనివారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ గారు తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు పరిశీలించి, పల్లె ప్రకృతి వనం నిర్వహణ గురించి ఆరాతీశారు. అనంతరం.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ 2025 సంవత్సరానికి సంబంధించిన ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్ల జాబితా వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవనీయ అదనపు కలెక్టర్ గారు, ఎంపీడీవో, ఎంపీవో, కార్యాలయ సిబ్బంది మరియు పోలింగ్ స్టేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ సంకల్పం

### రెండింటిని జోడిద్దుల వల్లే ముందు కు తీసుకుపోతాం
### గత పాలకులు ఎనిమిది లక్షల కోట్లు అప్పులు మిగిలాయి
### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నాగర్కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 06 పల్లె వెలుగు దినపత్రిక:** గత పాలకులు 10 సంవత్సరాల పరిపాలనలో 8.19 లక్షల కోట్ల అప్పు భారం చేసి రాష్ట్రానికి దివాలా తీసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ ను నెరవేర్చుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర మంత్రులు జూపల్లి కృషా?రావు, వాకిటి శ్రీహరి, స్థానిక శాసన సభ్యులు తుది మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్బంగా రెవెన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం పైన ఇన్ని అప్పులు ఉన్నా ప్రతి నెల చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాన్ని జోడేద్దుల వలె ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. ప్రజల దీవెనలతో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం అసలు ప్రభుత్వం అంటే ఇలా ఉండాలి అని ప్రజల చేత శభాస్ అని మెప్పులు పొందుతున్నారుఅధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, రూ. 21 వేల కోట్లతో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణ మాఫీ, గత ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు 10 వేల చొప్పున రైతు భరోసా ఇస్తే ఈ ప్రభుత్వం 12 వేల చొప్పున ఇచ్చిందన్నారు.గత ప్రభుత్వం రైతులు తమ తమ పొలాలలో వరి వేస్తే ఉరి అన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతును రాజు చేయాలనే ఉద్దేశ్యంతో సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కొత్తగా 7 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు పాత రేషన్ కార్డుల్లో పెళ్ళైన, పుట్టిన వారి పేర్లు కొత్తగా చేర్చడం జరిగిందన్నారు. గత పాలకులు పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేదని, కనీసం సంవత్సరానికి 2 లక్షల ఇల్లు కట్టిన ఐదు సంవత్సరాల్లో 10 లక్షల ఇళ్లు కట్టేవారని కానీ వారికి పేదల సంక్షేమం కంటే కమిషన్లే ముఖ్యమని కాళేశ్వరం కట్టారని దుయ్యబట్టారు.ప్రజాపాలనలో తొలి విడతగా రూ. 22,500 కోట్ల నిధులతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు . ప్రతి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లు ఎవరిది ఏ స్థాయిలో ఉందో చూసి వెంటనే లబ్ధిదారుని ఖాతాలో డబ్బులు జమచేస్తున్నామని తెలియజేశారు.వనపర్తి జిల్లాలో కలెక్టర్ ఆదర్శ్ సురభి చాలా బాగా పనిచేస్తున్నారని అభినందించారు. బాగాపనిచేసే అధికారులను అక్కునచేర్చుకుంటామని, దురుద్దేశ్యపూర్వకంగా పనిచేసే అధికారులను చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలోని రైతులకు భూ భారతి చట్టం ద్వారా తమ భూములకు భరోసా కల్పించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృషా?రావు మాట్లాడుతూ.గత పాలకుల ముందు ప్రభుత్వాలు నడిపిన పాలకులు 70 వేల కోట్ల రుణాలు చేస్తే గత పాలకులు 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి వందకు ఒకరిద్దరి మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారందరూ త్వరగా ఇళ్ళు కట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక డైరీ క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం స్వంత ఇల్లు లేదు అని బాధపడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామనీ చెప్పారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని ఇందుకోసం ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 5.00 లక్షల చొప్పున రూ. 22,500 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందిరమ్మ ఇంటి మంజూరులో గత పాలకుల మాదిరి ముఖం చూసి బొట్టు పెట్టలేదని, పార్టీలకతీతంగా అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇంటి నిర్మాణానికి డబ్బుల ఇబ్బందులు లేకుండా ప్రతి సోమవారం ఇంటి నిర్మాణం స్థాయి చూసి డబ్బులు వేయడం జరుగుతుందన్నారు.గృహ నిర్మాణ శాఖ మంత్రి స్వయంగా







ఫోన్ చేసి మీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఆలస్యం అవుతుంది అని అడుగుతున్నారని తెలిపారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల సందర్బంగా వనపర్తి నియోజక వర్గంలో తూడి మేఘా రెడ్డిని గెలిపిస్తే వనపర్తి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా అని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం నియోజక అభివృద్ధి కొరకు ఇప్పటికే రూ. 1000 కోట్లు ఒకసారి మరోసారి 280 కోట్లు మంజూరు చేయగా పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. అభివృద్ధి పరంగా రాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం తర్వాత అంతటి ప్రాధాన్యత వనపర్తి నియోజకవర్గానికి కల్పించాలని మంత్రిని కోరారు.ప్రాంతంలో గిరిజనులు అధికంగా ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు అదనంగా మంజూరు చేయాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 6,127 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు.వాటిలో 3565 ఇళ్లకు మార్క్ అవుట్ ఇవ్వగా నేటి వరకు 180 చెత్తు లెవెల్ పూర్తి అయ్యాయని, 150 ఇళ్లు రూఫ్ లెవెల్, 1220 బేస్మెంట్ లెవెల్ పూర్తి అయి మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయని వివరించారు. మంగంపల్లిలో ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు బట్టలు పెట్టగా స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి వ్యక్తిగతంగా లబ్ధిదారులకు బట్టలు పెట్టారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విషు?వర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, ప్రజా డాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పరిడాల శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోదరులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి
- టియుడబ్ల్యూజె ( ఐజేయు) జర్నలిస్టు నాయకులు



**కల్వకుర్తి సెప్టెంబర్ 6 , పల్లె వెలుగు దినపత్రిక:** జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఐజేయూ ఆధ్వర్యంలో ఈ నెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో నిర్వహించనున్న మెగా హెల్త్ క్యాంపు ను విజయవంతం చేయాలని ఐజేయూ కల్వకుర్తి నియోజకవర్గ కార్యదర్శి కస్తూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కల్వకుర్తిలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐ జే యూ, యశోద ఆసుపత్రి మలక్ పేట (హైదరాబాద్) సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ సందర్బగా యూనియన్లకు అతీతంగా జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్న ప్రతి ఒక్క జర్నలిస్టుతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని సంకల్పంతో ఐ జేయూ మహోన్నత నిర?యం తీసుకుందని, అందులో భాగంగా జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న మిత్రులతో పాటు, వారి కుటుంబ సభ్యులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలన్న సంకల్పం తీసుకుందని శ్రీనివాస్ తెలిపారు. సమాజ వృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టులు అనారోగ్య సమస్యలు, మానసిక ఒత్తిళ్లకు అనునిత్యం గురవుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమాజంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం గురించి గతంలో ఏ సంఘం పట్టించుకున్న పాపాన పోలేదని, అయితే ప్రస్తుతం ఐజేయూ ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర?యం తీసుకోవడంపై ఈ సందర్బగా హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 10న ఉదయం 9:00 నుంచి ప్రారంభం కానున్న హెల్త్ క్యాంపు సదుపాయాన్ని కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన అన్ని పత్రికలు, టీవీలు, సామాజిక మాధ్యమాల్లో పనిచేస్తున్న జర్నలిస్టు మిత్రులు, వారి కుటుంబ సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కస్తూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఐజేయూ కల్వకుర్తి మండల అధ్యక్షుడు జహీర్, సీనియర్ నాయకులు రవి, బాలయ్య, శివశంకర్, నందు, ఆంజనేయులు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షుడికి హార్దిక శుభాకాంక్షలు

### రాజనాల శ్రీహరి



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 (పల్లె వెలుగు )** తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్. సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్బగా వారికి ఆర్థిక శుభాకాంక్షలు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లడానికి కీలక పాత్ర పోషించిన మహేష్ కుమార్ గౌడ్ చెప్పవచ్చు ఎప్పటికప్పుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థాయి నుంచి మండలాలలో డివిజన్లో జిల్లాలలో తీసుకెళ్లడంలో విజయవంతమయ్యారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ నాయకుల ఆశీస్సులతో జాతీయ నాయకులు కార్గే సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో తెలంగాణకు రాబోయే రోజులు ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజల ఆకాంక్ష కాంగ్రెస్ నాయకుల పక్షాన బడుగు బలిగిన వర్గాలకు ఒక అవకాశం బీసీ నినాదం లో బీసీకి ముఖ్యమంత్రి ఇవ్వాలని రాజనాల శ్రీహరి కోరినారు.

## అంగరంగ వైభవం గా స్వామి వారి శోభాయాత్ర.


### తరలివచ్చిన భక్తజనం. కోలాటాలు భజనలు.



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 6 ( పల్లె వెలుగు** వినాయక నవరాత్రులు ముగింపు సందర్బగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శనివారం స్వామి వారి శోభాయాత్ర, అంగరంగ వైభవంగా భక్తుల నిరాజానాలతో, కోలాటాలు, భజనలు తో కొనసాగింది.. స్వామివారి వాహనానికి ముందు, బాణాసంచా పేలులతో వెంకటాపురం పట్టణం దద్దరిల్లింది. వెంకటాపురం పట్టణంలో భారీ పోలీసు బందోబస్తుతో స్వామివారి నిమజ్జనా కార్యక్రమం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. శుక్రవారం కొన్ని ఉత్సవ కమిటీలు నిమజ్జనాన్ని వాయిదా వేసుకొని,శనివారం నిమర్జనా కార్యక్రమాలను నిర్వహించారు. జక్కుల వారి వీధి, జీసీసీ, శివాలయం రోడ్, మెయిన్ రోడ్, ఇంకా అనేక ప్రాంతాల నుండి స్వామివారి శోభాయాత్ర కార్యక్రమం, భక్తుల జై గణేశా, జై, జై గణేష అనే నినాదాలతో స్వామివారిని సాగనంపారు. బల్లకట్టు వాగు తో పాటు,వాజేడు పూసూరు గోదావరి భారి వంతెన వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనా కార్యక్రమాలను నిర్వహించారు.

## తెలంగాణలో విచ్చలవిడిగా రాబోతున్న మైక్రో బ్రూవరీలు

### ఇక నుండి హొటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, పర్యాటక ప్రదేశాల్లో కూడా బీర్ల అమ్మకాలు
### 1000 చదరపు అడుగుల స్థలం ఉంటే చాలు..
### దరఖాస్తుకు రూ.1 లక్ష మాత్రమే,



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 06 పల్లె వెలుగు దినపత్రిక:** మందు ప్రియులకు శుభవార్త బీర్ కావాలంటే వైన్స్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు.. ఇక నుండి తెలంగాణలో ఎక్కడ పడితే అక్కడ బీర్ దొరకపోతుంది. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టిసియుఆర్.) తో పాటు కరీంనగర్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రూవరీలకు అనుమతిచ్చిన ఎక్సైజ్ శాఖ టిసియుఆర్ పరిధిలోను జీహెచ్ఎంసీ, బోడుప్పల్, జవహర్ నగర్, పీర్జాదిగూడ, బడంగ్ పేట్, బండ్లగూడ జాగీర్, నిజాంపేట్, మీర్ పేట్ పరిధిలో కూడా దరఖాస్తుల స్వీకరణ నిబంధనల ప్రకారం ఎన్ని దరఖాస్తులు వచ్చినా అన్ని అనుమతులు ఇస్తామని తెలిపిన ఎక్సైజ్ శాఖ ప్రకటిస్తుంది. రాష్ట్ర ఖజానా కోసం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తుంది. రాబోయే రోజుల్లో వైన్స్ షాపులు కూడా ఈ విధంగానే కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మైక్రో బ్రువరీలు మరింత విస్తరించే అవకాశాలు లేకపోలేదని చెప్పవచ్చు

# రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి

## అన్నదాత పోరు పోస్టర్ను ఆవిష్కరన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కల్లూరు పల్లె వెలుగు** .రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలి అని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. అనంతరం ఆయన కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ9వ తారీఖున ఆర్డీవోలకు వినతి పత్రాలు అందచేత కార్యక్రమం నంద్యాల బొమ్మల సత్రంలోని %ఎ%మార్ట్ దగ్గర నుండి నంద్యాల ఆర్డీవో ఆఫీస్ వరకు రైతులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుంది అన్నారు.అన్నదాత పోరు పోస్టర్ను వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆవిష్కరించారు.

**జడలు విప్పిన బ్లాక్ మార్కెట్.** ఎరువులను బ్లాక్ చేసి.. రూ.250-300 కోట్ల మేత రైతుకు అండగా వైయస్సార్సీపీ రాష్ట్రంలో యూరియా కోసం, ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోంది. ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల ద ృష్టికి తీసుకెళ్లడానికి %ూ=జ్రూ% ఆధ్వర్యంలో 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓలకు వినతిపత్రాలిచ్చే కార్యక్రమం చేపట్టాం. రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదు. రైతులు క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చెన్నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా? రైతులు ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తుకు రావడం దౌరాగ్యం. చేసిన తప్పిదాలకు లెంపలేసుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కష్టాలు వారిపట్ల మానవత్వం చూపించాల్సింది పోయి.. ఇంకా అవమానపర చడం దారుణం. రాష్ట్రానికి వచ్చిన ఎరువుల్లో అధికభాగం ప్రైవేటుకు మళ్లించడం వల్లే ఈ సమస్య వచ్చిందని అచ్చెన్నాయుడే స్వయంగా చెప్పాడు. సహజంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వం ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50 శాతం ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా, పీఏసీఎస్ లు, ఎఫ్పీఓల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రైవేటుకు కేటాయించన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీచేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరగుతుంది.మరి అలాకాకుండా, మార్క్ ఫెడ్ కు ఇవ్వాల్సిన 50శాతం ఎరువులను తగ్గించి, ప్రైవేటుకు కేటాయించడం అత్యంత దుర్మార్గం. ప్రైవేటుకు ఇచ్చిన యూరియాను బ్లాక్ చేసి, బస్తా రూ.270 ఉంటే, దాన్ని రూ.450-600కు అమ్ముతున్నారు. అంటే ఒక్కో బస్తామీద రూ.200 నుంచి రూ.300 వరకూ అధికం. రైతుల్ని పీల్చి పిప్పి చేసి, అధిక ధరలకు యూరియాను అమ్మి వసూలుచేసిన ఆ సొమ్ము ఎవరి జేబులోకి చేరింది? ఏటా 6-7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం ఉంటుంది. ఇందులో ప్రైవేటుకే ఎక్కువ పోయింది. అంటే ఒక్కో బస్తామీద రూ.200-300 వేసుకుంటే.. వీళ్లు రైతుల్ని పిండేసి ఎంత సంపాదించారో అర్థం చేసుకోండి.దాదాపుగా రూ.250 నుంచి రూ.300 కోట్ల వరకూ స్కాం చేశారు.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరతలేదని, గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు. గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తే.... రైతులకు ఎందుకు దొరకడంలేదు.సాగు విస్తీర?ం కూడా ఈ ఖరీఫ్ సీజన్లో తగ్గినప్పుడు, ఎరువుల లభ్యత ఎందుకు లేదు?పై రెండు విషయాలను చూస్తే ఎరువులను బ్లాక్ తరలించి.. సొమ్ము చేసుకయున్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు. సమస్య ప్రైవేటు వ్యక్తుల నుంచి వస్తుందని అనుకున్నప్పుడు వెంటనే ప్రభుత్వ విభాగమైన మార్క్ ఫెడ్ కు కేటాయింపులు ఎందుకు చేయలేదు? మా ప్రభుత్వంలో పెట్టిన గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేల సిబ్బంది ప్రతి గ్రామలోనూ ఉన్నారు కదా? వారి సేవలను ఎందుకు వాడుకోలేదు? గతంలో మేం చేసినట్టుగా, ఆర్బీకేల ద్వారా ఎరువుల పంపిణీ ఎందుకు చేపట్టలేదు?బయట మార్కెట్ కన్నా రూ.50 తక్కువమే వైయస్కసార్సీపీ హయాంలో సప్లై చేశాం. అలా ఎరువుల కంపెనీలతో ఎందుకు మాట్లాడుకోలేదు?రైతులకు ఎరువులు అందించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. యూరియా బస్తాలు బస్తాలుగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుంటే కళ్ళు మూసుకున్నారు. ఎరువులు దొరక్క రైతు పంటను పాడుచేసుకోవాల్సిన దుస్థితి రావడం... చంద్రబాబు పాలనలో జరిగిన ఘోర వైఫల్యం. ఎరువులను టీడీపీ వాళ్లే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులు నల్ల బజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేస్తున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీలు లేవు. ఎవ్వరి మీదా చర్యలు లేవు.చంద్రబాబుకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు., కానీ, రైతులకు గతంలో సులభంగా దొరికే యూరియా బస్తా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వానంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని తీసుకొచ్చారు.మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలులేక రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా చంద్రబాబులో కనీస చలనం కలగడం లేదు.వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్క జొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు, ఉల్లి ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును మీ ప్రభుత్వం ఆదుకోలేదు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు 9,025 టన్నుల ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలుచేయడం ద్వారా రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6 వేల నుంచి రూ.12 వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.లక్ష ధర రైతులకు లభించింది.కోవిడ్ లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు పెట్టి.. ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నాం. కానీ, ఇప్పుడు అలాంటి చర్యలే లేవు.

మేం ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చు చేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. రైతులకు చేదోడుగా నిలిచే ఆర్బీకేల వ్యవస్థను నాశనం శారు. ఉచిత పంటల బీమాకు పాతర వేశారు. ఏ సీజన్ లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్లో గా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ (పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసం చేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్తో సంబంధం లేకుండా రైతులకు పెట్టుబడి సహాయం కింద ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు పొడిచారు.. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5 వేలు మాత్రమే. అది కూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు.రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చూడాలి. రైతుల చెంతకే వాటిని చేర్చాలి. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి. ఎరువులను పక్కదోవ పట్టలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. సహా పంటలకు గిట్టుబాటు ధర అందించాలి. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలి. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేస్తోంది...ఈ కార్యక్రమంలో కల్లూరు ఎంపీపీ శారద, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షురాలు సిద్ధారెడ్డి రేణుక,వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# మర్రిపాడు లో ఘనంగా గురుపూజోత్సవం




**మర్రిపాడు సెప్టెంబర్ 06 పల్లె వెలుగు** : మండల స్థాయి గురుపూజోత్సవ వేడుకలను మర్రిపాడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల అభివ ృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమం లో ఎంతో వేడుకగా నిర్వహించారు. ఈ సందరరేగా మండల విద్యాశాఖ అధికారి-1 తిరుపతయ్య మాట్లాడుతూ దేశ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని,ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు.అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన దొంతు.రత్నయ్య,స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందరరేగా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ప్రశంసా పత్రాన్ని పొందిన మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి,మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం.సుధాకర్.పీ.పద్మలత, ఆర్.శ్రీనివాసులు,కే.హరికృష?, ఎస్.శంకర్,సీహెచ్.వెంకటరమణయ్య,పీ.నాగరాజు,ఎం.మంజుల,బీ.పద్మమ్మ,పీ. వెంకటరెడ్డి,అబ్దుల్ మనాఫ్,జె.పద్మ,ఈ.మౌనిక బీ.వెంకటేశ్వరరాజు,షేక్.జిలాని, పీ.అతల్యా రాణి,బీ.అపర?, షేక్. సాబీహ,షేక్.మహమ్మద్ రఫీ,కె.పెంచలయ్య,బీ.వెంకటేశ్వర్లు, టీ.సుధాకర్ రావు,ఈ.భాగ్యమ్మ లను ఘనంగా సన్మానించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రత్నయ్య వేడుకకు విచ్చేసిన అతిథులందరికీ విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.కదిరినాయుడు పల్లికి చెందిన గంగిరామ చారిటబుల్ ట్రస్ట్ వారు మెమెంటోలు,శాలువాలు,పూలమాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి,పోలిరెడ్డి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,మస్తాన్, ఉపాధ్యాయులు,సిఆర్ఎంటీలు,ఆఫీస్ సిబ్బంది,బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నానో యూరియా డిఎపి వాడండి,

## ప్రభుత్వ సర్వేలను సకాలంలో పూర్తి చేయండి, సర్వసభ్య సమావేశంలో అధికారులు.




**శిరివెళ్ల :పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి రైతన్నలు నానో యూరియా, నానో డి ఏ పి వాడాలని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం అధ్యక్షతన జరిగిన సమావేశానికి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందరరేగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా కొరత డి ఏ పి అధిక ధర ఉన్నందున నానో యూరియా డి ఏ పి వాడితే అధిక పెట్టుబడులను అరికట్టవచ్చని రైతులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన స్వామిత్వ, కౌశాలం ఇతర సర్వేలను సకాలంలో పూర్తి చేసేందుకు గ్రామపంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది క ృషి చేయాలని ఎంపీడీవో సి శివ మల్లేశ్వరప్ప పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై చిన్నపాటి వర్షం వచ్చినా నీరు దిగువ ప్రాంతానికి గాని డ్రైనేజీ కాలువల్లోకి గాని వెళ్లే మార్గం లేక సిసి రోడ్డుపైనే నిలిచి ఉంటున్నదని తద్వారా విద్యార్థులు మహిళలు ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఇఓపిఆర్డి శ్రీనివాసుల శర్మ సమావేశంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ద ృష్టికి తీసుకువచ్చారు. చివరగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాను అధికారులు పంపిణీ చేయాలని డ్రైనేజీ సమస్యలను అధిగమించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయ శ్రీ, డిప్యూటీ డిఇఓ శంకర్ ప్రసాద్, ఇతర మండల గ్రామ స్థాయి అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఆర్ సిఎం ఎయిడెడ్ పోస్టుల్లో జాయినింగ్ ఆర్డర్స్ తారుమారు చేసిన జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**ఆర్జెడి,డిఈఓల అక్రమాల పై విచారణ చేయాలి**

**కోర్ట్ ఆర్డర్ ను తప్పుదోవ పట్టించిన ఆర్ సిఎం యాజమాన్యం విద్యాశాఖ అధికారులు**

**పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట**

**పిడియస్ యు, ఏఐఎస్ బి, పిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన**




**కడప ఇన్చార్జి సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** కడప జిల్లా ఆర్ సిఎం డయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని బాధ్యులైన విద్యాశాఖ అధికారులు,ఆర్ సీఎం యాజమాన్యం జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసులు నమోదు కోరతూ శనివారం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్ యు, ఏఐఎస్ బి, పియస్ యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా

**అంకన్న, సుబ్బారాయుడు, జయవర్ధన్ లు మాట్లాడుతూ..** 2023- 24 గత విద్యా సంవత్సరంలో ఆర్ సిఎం డయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా తీసుకుంటున్నారని లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందిని, పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు అనురాధ, మీనాక్షి,రాజగోపాల్ రెడ్డి, ఆర్జెడి శామ్యూల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్ సిఎం పాఠశాలల యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆరు మండలాల్లోని విద్యా శాఖ అధికారులు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను పక్కనపెట్టి ఆర్.సి.యం డయాసిస్ వారు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ తో జీతాలు చేస్తూ విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదని,వారి సర్వీస్ రిజిస్ట్రార్ లను తనిఖీ చేసి సమగ్ర విచారణ చేసి తప్పుడు పద్ధతిలో జీతాలు చేస్తున్న విద్యాశాఖధికారులు పై చర్యలు తీసుకొని విద్యార్థులకు రోస్టర్ ప్రకారం ఏ పాఠశాలలో అయితే జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు ఆ పాఠశాలలో తరగతులు బోధించి విద్యాభివ ృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్,పిఎస్ యు జిల్లా కన్వీనర్ గోపి,పిడియస్ యు నగర నాయకుడు కార్తీక్, సురేంద్ర,సుదీర్, మహేష్, ఖలీల్,ఇంతియాజ్, మనోహర్,వెంకటేష్, శ్రీనివాసులు రెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటా కు 3వేల రూపాయల కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం

## కడప కలెక్టరేట్ వద్ద ఉల్లిగడ్డలు పెట్రోల్ పోసి తగలబెట్టి నిరసన ప్రభుత్వం ప్రకటించిన 1200 మద్దతు ధర ద గా చేయడమే కలెక్టరేట్ వద్ద ఉల్లి రైతుల ఆందోళనలో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి



**కడప ఇన్చార్జి సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** ఉల్లికి కనీస మద్దతు ధర క్వింటా కు 3వేల రూపాయల కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసే వరకు పోరాటం చేస్తామని శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉల్లి రైతుల ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందరరేగా రైతులు ఉల్లిగడ్డలు పెట్రోల్ పోసి తగలబెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందరరేగా చంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ఉల్లి సాగు చేసే జిల్లాలలో కడప జిల్లా కూడా ప్రధానమైనది కడప జిల్లాలో దాదాపు పది వేల ఎకరాల ఉల్లి సాగు చేసినట్లు ప్రాథమిక సమాచారం అయితే ఉల్లి ధర ఎన్నడూ లేని విధంగా పూర్తిగా పడిపోయింది క్వింటా వెయ్యిరూపాల కూడా లేదు ప్రభుత్వం 1200 రూపాయలు ప్రకటించి కొనుగోలు చేస్తాము అంటున్నది 1200రూపాయలకు అమ్మితే కనీసం పెట్టుబడులు కూడా ఎల్లవు . ఉల్లి ఎకరం సాగు చేయడానికి సేద్యము విత్తనాలు ఎరువులు ,పురుగు మందులు ,వ్యవసాయ కూలీలు, వ్యవసాయ మూలధనం వ్యయం తోపాటు నాలుగు నెలల పాటు ఇంటిల్లిపాది కంటికి రెప్పలా చూసుకోవాలి. చీడలు , తెగులు, వైరస్ లు వాతావరణ ప్రభావాలను అన్నింటినీ అధిగమించి పంట దిగుబడి చేతికి వచ్చేదాకా ఎకరాకు దాదాపు 80 వేల దాకా ఖర్చు అవుతుంది ఒక్క ఎకరాకు 70 క్వింటాలు దిగుబడి వచ్చినా ప్రభుత్వం ప్రకటించిన 1200 రూపాయలకు అమ్ముతే కనీసం పెట్టుబడులు కూడా రావు. ధర వచ్చేదాకా నిల్వ చేయడానికి కావలసిన చల్లని గిడ్డంగులు ( కోల్డ్ స్టోరేజ్) కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు . మరోవైపు మార్కెట్లో ధరలు అధికంగా ఉన్నాయి. రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు వినియోగదారులు మధ్య ధరల వ్యత్యాసం నివారించేందుకు , చీకటి మార్కెట్ల నివారణకు రైతులు నష్టపోకుండా ఉండేందుకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఆచరణ మాత్రం లేదు . రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం , ప్రభుత్వాలు తగినంత మద్దతు ధర కల్పించకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకునే దీన స్థితికి ప్రభుత్వాలు తీసుకువస్తున్నాయి . కావున ఉల్లి రైతులను ఆదుకోవడం కోసం డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు ప్రకారం కనీసం మద్దతు ధర క్వింటాకు 3000 రూపాయలు కేటాయించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేకపోతే భవిష్యత్తులో రైతులు చేయబోయే ఆందోళనకు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి పి భాస్కర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఎన్ వెంకట శివ, సి సుబ్రమణ్యం, కేసి బాదుల్లా, సురేష్, జి మద్దిలేటి, వెంకట్ రాముడు, శంకర్ నాయక్, భవాని శంకర్, నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు యానాలయ్య, బి సుబ్బారెడ్డి, ఎం సుబ్బరాయుడు, సాంబశివారెడ్డి మల్లికార్జున, భాగ్యలక్ష్మి, మునయ్య, రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, అమర్నాథరెడ్డి, పి ప్రభాకర్, శివ నాగేంద్ర, వెంకటరెడ్డి, పకీరప్ప, శ్రీనివాసులు రెడ్డి, శివశంకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమణారెడ్డి, ఈశ్వరయ్య, నాగయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అభివందనములతో.,(గాలి చంద్ర ) జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా సమితి కడప.

# భక్తకన్నప్ప ఆవాస విద్యార్థులకు డబుల్ డెక్కర్ ఐరన్ మంచాల విరాళము

## - తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మండ్రా శివానందరెడ్డి

**కొత్తపల్లి- పల్లె వెలుగు** : ఎన్నో ఏళ్లుగా మండలంలోని గోకవరం గ్రామంలో నల్లమల అడవులలో నివసిస్తున్న ఆదివాసి చెంచు బాలుర అభ్యున్నతి కోసం, ఆదివాసి గిరిజన బాలురు ఆత్మగౌరవంతో బ్రతకడానికి,వారి జీవితాలలో వెలుగులు నింపి వారి సంస్క ృతి సాంప్రదాయాలు అడుగంటి పోకుండా వారు ఆత్మగౌరవము, స్వావలంబనతో బ్రతకడానికి కావలసిన అనుకూల పరిస్థితుల ఏర్పాటుకు సేవా భారతి భక్త కన్నప్ప గురుకులం ఏర్పాటు చేయబడింది. అందులో ఉంటున్న గిరిజన విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి, నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డిలు విద్యార్థుల సౌకర్యార్థము శనివారం 15 డబల్ డెక్కర్ ఐరన్ మంచాలను విరాళముగా అందచేశారు. ఆవాస బాలురకు మంచాలు విరాళంగా ఇచ్చినందుకు ఎస్ ఎస్ వి వి సేవాకేంద్రకార్యవర్గము, ఆవాస బ ృందం, విద్యార్థులు ధన్యవాదములు తెలియచేశారు.



# ఆలయ పూన: నిర్మాణానికి విరాళం

**రాజుపాలెం సెప్టెంబర్ 6 పల్లె వెలుగు** వెల్లాల దేవస్థానంలో ఆలయ పునః నిర్మా ణం నకు 2,00116-00 విరాళం శ్రీ.చెన్నకేశవ, శ్రీ సంజీవరాయ స్వా మి మరియ శ్రీ.భీమలింగేశ్వర స్వా మి దేవస్థానముల వెల్లాల గ్రామం, కె.రాజుపాలెం, మం?, కడప జిల్లా కడప జిల్లా. కడప సాయిపేట గ్రామం నాకు చెందిన వారు బండి. ఆంజనేయులు ధర్మపత్ని .బండిదేవకీదేవి. ఆలయ పునః నిర్మా ణము నకు 2,00116-00 రూపాయలు విరాళం ఇచ్చారు అని దుద్దేల సుబ్బి రెడ్డి ఆలయ అర్చకులు మరియు క్లార్క్ జె. రామమోహన్ వారు తెలిపారు మరియు దేవస్థానం నకు వీరివిరిగా విరాళాలకు సహకరించవలసినదిగా కొరదమైనది. కమిటీసభ్యు లు జి. లక్ష్మి నారాయణ రెడ్డికొరదమైనదిజి అలాగే. ఈ రోజు అన్నదానం నాకు సహకరించిన వారుశ్రీ యాతం రాజా బాబు యాదవ్ వీరిధర్మపత్ని శ్రీమతి యాతం లక్ష్మి దేవి గార్ల పెద్దకుమారుడు యాతం రామ్ సాయినాథ్ యాదవ్,కుమార్తెయాతం సాయి కల్పన యాదవ్,చిన్నకుమారుడు యాతం యువరాజ్ యాదవ్. పోట్లదుర్తి(గ్రామము), యర్రగుంట్ల(మండలం), కడప (జిల్లా)

వీరిపూర్వికుల గ్రామం కుమ్మరపల్లి

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అప్పటి జిల్లా విద్య శాఖ ఏడి ,మరియు డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి ఫాదర్ జాన్సన్ చెట్టూరి పై చర్యలు తీసుకోవాలి

**ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షుడు ఆర్ యున్ గొల్లపల్లి భాస్కర్ డిమాండ్**

**ఆర్,సి,యం యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలి....**

**ఆర్,సి,యం స్కూల్స్ యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు కుమ్మక్కు అయ్యి అధ్యేచ్ఛగా అక్రమాలు...**

**తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి...**

**ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లె భాస్కర్ డిమాండ్**

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 6 పల్లె వెలుగు శనివారం ప్రొద్దుటూర్ నగరంలోని తాసిల్దార్ కార్యాలయం లోని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్ నెంబర్ 6/2022 ఆఫీస్ నందు విలేకరుల సమావేశంలో కడప జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లె భాస్కర్ మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా రోమన్ క్యాథలిక్ మిషన్(ఆర్,సి,యం ) యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కాకుండా ఒక చోట భర్తీ చేయాల్సిన పోస్టులను మరొక చోట చెసిన ఈ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలుకు పంపాలని ఈ సందరరేగా వారు డిమాండ్ చేశారు.



అంతేకాకుండా రోమన్ క్యాథలిక్ చర్చిలలో పనిచేస్తున్న ఫాదర్స్ కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులకు ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగం ఎలా ఇస్తారు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఎవరైతే క్రిస్టియన్ మతాన్ని స్వీకరిస్తారో వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం కూడా జరిగింది కానీ ఫాదర్ జాన్సన్ సెట్టూరు గారు నిబంధనలు ఏమీ పాటించకుండా దొంగ ఎస్సీ సర్టిఫికెట్లు స ృష్టించి వారికి ఉద్యోగాలు ఇవ్వడం కూడా జరిగింది

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో ఆర్,సి,యం యాజమాన్య ప్రభుత్వ అనుమతులతో గత సంవత్సరం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారు. ఇవి కూడా ఎక్కడ రోస్టర్ పాయింట్స్ పాటించకుండా. అదేవిధంగా ఆర్,సి,యం యాజమాన్యం ఇంకా భరితెగించి ఆర్జెడి, డి,ఈ,ఓ అనుమతులు ఇచ్చిన ఆదేశాలను పక్కన పెట్టి, ఆర్సీఎం యాజమాన్యం రోస్టర్ పాయింట్లను, పాఠశాలలను, ప్రాంతాన్ని తారు మారు చేసి ఇష్టం వచ్చి నట్లు బద్వేల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళా అభ్యర్థులు దొంగ క్యాస్ట్ సర్టిఫికెట్లు సమర్పించిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చారు. మైదుకూరు మండలం కనిగిరి లో ఇవ్వాల్సిన పోస్టులను కడపలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ లో ఇక్కడివి అక్కడ అన్నట్లు ఇష్టం వచ్చినట్లు పోస్టింగ్ లు ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల నోటిఫికేషన్ ప్రకారం ఇచ్చిన పోస్టులను భేకతారు చేస్తూ కడప, మైదుకూరు, పోరుమామిళ్ల ఇలా చాలా మండల ఏంఈఓ ల తో ఆర్,సి,యం యాజమాన్యం కుమ్మకు అయ్యి ఖజాన శాఖ వారిని కూడా బోల్తా కొట్టించి జీతాలు తీసుకుంటున్నారు.

ఇలా ప్రభుత్వం ఒక చోట పోస్టుల భర్తీ కి అనుమతులు ఇస్తే, ఆర్,సి,యం యాజమాన్యం మరొకచోట తమకు ఇష్టం వచ్చిన వారికి పోస్టులను ఇచ్చి ఏద్దేచ్చాగా అక్రమాలకు పాల్పడుతున్నారని, వారి పైన విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు పంపాలని డిమాండ్ చేశారు. అంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించ్చారు... అదేవిధంగా గతంలో పని చేసినటువంటి కడప జిల్లా విద్యాశాఖ ఏడి మునీర్ ఖాన్,కడప డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి ఇద్దరు పరీక్షలకు హాజరైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలించకుండా బీసీ డీ, బిసి బి, బి సి ఎ, వంటి కన్వర్టెడ్ క్రిస్టియన్ పోస్టులను దొంగ కాస్ట్ సర్టిఫికెట్ తయారు చేపించి పోస్టులను డబ్బులకు అమ్ముకున్న ఆర్,సి,యం డీ,జీ,యం జాన్సన్ చెట్టూరు మరియు అతనికి సహకరించినటువంటి విద్యాశాఖ అధికారులపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేసి వారిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించాలని ఈ సందరరేగా వారు హెచ్చరించారు లేనిపక్షంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష కమిటీ వేసి జిల్లా వ్యాప్తంగా వున్న ఆర్,సి,యం స్కూల్ ముట్టడి చేస్తామని ఈ సందరరేగా వారు తెలియజేశారు అలాగే ఈ విషయాన్ని, విద్యాశాఖ మంత్రి ద ృష్టికి మరియు డిప్యూటీ సీఎం గారి ద ృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పర్లపాడు చిన్నయ్య డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మండలాల స్మార్ట్ కిచెన్ పనులు వేగవంతంగా పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

## పి4 భాగస్వామ్యం తో స్మార్ట్ కిచెన్ మెటీరియల్



వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, సెప్టెంబర్ 6: పల్లె వెలుగు మండలాల స్మార్ట్ కిచెన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారుశనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోనీ మండలాల్లో స్మార్ట్ కిచెన్ ల నిర్మాణాల అంచనాలు,టెండర్లు, మెటీరియల్ సంబంధిత అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ద్వారా నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటికే కడప, సి కె దీన్నే, జమ్మలమడుగు మూడు మండలాల్లో స్మార్ట్ కిచెన్ లను విజయవంతంగా ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందచేస్తున్నామని తెలిపారు. మిగిలిన 33 మండలాలలో వివిధ స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల నిర్మాణాలకు సంబంధించి టెండర్లు పిలిచి రానున్న మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా అధికారులు ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి స్మార్ట్ కిచెన్ 1200 చదరపు అడుగులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు అలాగే స్మార్ట్ కిచెన్ కు సంబంధించిన మెటీరియల్ ఆయా మండలాలలో విజయవంతమైన వ్యక్తులను గుర్తించి పి 4 భాగస్వామ్యంతో అందించే విధంగా క ృషి చేయాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఇప్పటికే పి4 భాగస్వామ్లను గుర్తించామని అదేవిధంగా మిగిలిన మండలాలు త్వరితగతన గుర్తించాలన్నారు.స్మార్ట్ కిచెన్ లకు అవసరమైన ప్రక ృతి వ్యవసాయ కూరగాయలు, ఆకుకూరలు అందజేయడానికి స్వయం సహాయక గ్రూపులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే స్మార్ట్ కిచెన్ పరిధిలోని పాఠశాలలకు ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి ఏజెన్సీల ద్వారా వాహనాలను గుర్తించాలన్నారు. ప్రతి స్మార్ట్ కిచెన్ కు కిచెన్ మేనేజర్ నియమించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్,డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డిఇఓ శంషుద్ధీన్,ద్వామా పిడి ఆదిశేషారెడ్డి, సీపీఓ హజరతయ్య, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మద్దన్న, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ నగర్ రోడ్డులో ఆక్రమణలు తొలగించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 6 పల్లె వెలుగు నగరంలోని ఉపాధ్యాయ నగర్ రోడ్డులో రాకపోకలకు అడ్డంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా వచ్చిన వినతులను శనివారం అధికారులతో కలసి ఉపాధ్యాయ నగర్, మానస సరోవర్ మార్గంను సందర్శించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ నగర్ మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఆక్రమణలు ఉన్నాయని పిర్యాదులు వచ్చాయని అన్నారు. ప్లానింగ్, ఇంజినీరింగ్ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయ నగర్ లో సీసీ రోడ్లు లేని ప్రాంతాల్లో రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్లాట్లలో చెత్తా చెదారం తొలగించి శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరుగు జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్



**జాతీయ మహిళా సాధికారిత కాన్ఫరెన్స్ కు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి, సెప్టెంబర్ 06: సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో తిరుపతి జిల్లాలో జరుగు జాతీయ మహిళా సాధికారిత కానారేన్స్ కు చేపట్టవలసిన ఏర్పాట్లపై ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్ మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జిల్లా ఎస్ పి, హర్ష వర్ధన్ రాజు,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మునిసిపల్ కమీషనర్ నారపు రెడ్డి మౌర్య లతో కలిసి శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ మినీ కానారేన్స్ హాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతీయ మహిళా సాధికారిత కు కానారేన్స్ విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నందు జాతీయ మహిళా సాధికారిత కు కానారేన్స్ కు దేశంలోని ప్రతి రాష్ట్రం నుండి సభ్యులు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. వీరందరూ కూడా రెండు రోజులు మహిళలల సమస్యల మీద సుదీరంగా చర్చించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్నిఅన్ని శాఖల వారు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 14, 15 వ తేదీలలో జాతీయ మహిళా సాధికారిత కు కానారేన్స్ కు అన్ని రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు రానున్నారని అలాగే లోక్ సభ, శాసన సభ స్పీకర్లు, రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి ,రాష్ట్ర మంత్రులు మరియు ఇతర ప్రముఖులు విచ్చేయనున్నారని ఇందులో భాగంగా వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు.

అనంతరం తిరుపతి రాహుల్ కన్వర్షన్ సెంటర్ నందు జరుగు జాతీయ మహిళా సాధికారిత కానారేన్స్ కు సంభందించి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ సెక్రెటరీ జనరల్ ప్రసన్నకుమార్, జిల్లా ఎస్ పి, హర్ష వర్ధన్ రాజు,జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి లతో కలిసి ముందుస్తూ ఏర్పాట్లపై పరిశీలించి వేదిక నందు ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులను, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేయాలనీ ఎటువంటి ఆటంకాలు కలగకుండా సంబందిత అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జాతీయ మహిళా సాధికారిత కమిటీ సభ్యులు చంద్రగిరి కోటను సందర్శన చేయు సందరరేగా చంద్రగిరి కోట నందు చేపట్టవలసిన ఏర్పాట్లపై టూరిజం అధికారులతో కలసి పర్యవేక్షించి చంద్రగిరి కోటను అన్ని హంగులతో సిద్ధం చేసి వచ్చు ప్రముఖులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. కోట నందు సాంస్కృతిక కార్యక్రమాలను మరియు మ్యూజిక్ లైట్ అండ్ సౌండ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే చంద్రగిరి కోటకు చేరుకునే మార్గంలో అప్రోచ్ రోడ్లు, చంద్రగిరి కోట వద్ద బ్యారికేడ్ల ఏర్పాటు, స్టేజ్ వద్ద ఎల్ ఈ డి స్క్రీన్ తదితర ఏర్పాట్లపై సంబందిత అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, ప్రోటోకాల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివశంకర్ నాయక్, అడిషినల్ ఎస్.పి. రవిమనోహరాచ్చారి, డిపిఓ సుశీల దేవి, తిరుపతి, చంద్రగిరి డిఎస్పీలు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్సీ సురేందర్ నాయుడు, టూరిజం ఆర్.డి. రమణ ప్రసాద్, డి ఐ పి ఆర్ ఓ పి గురుస్వామి శెట్టి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మైలేరి మల్లయ్య కు సన్మానం

ఆళ్లగడ్డ సెప్టంబర్ 6,పల్లె వెలుగు ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మైలేరి సురేఖ ను నియమించినందుకు శ్రీశైలం నియోజక వర్గం లోని మహానంది మండలం జనసేన పార్టీ నాయకులు ఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయం లో ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ను ఘనంగా సన్మానించారు. శనివారం వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్ సిఎం ఎయిడెడ్ పోస్టుల్లో జాయినింగ్ ఆర్డర్స్ తారుమారు చేసిన జాన్సన్ చెట్టూరి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**ఆర్జెడి,డిఈఓల అక్రమాల పై విచారణ చేయాలి**

**కోర్ట్ ఆర్డర్ ను తప్పుదోవ పట్టించిన ఆర్ సిఎం యాజమాన్యం విద్యాశాఖ అధికారులు**

**పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్ యు, ఏఐఎస్ బి, పిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన**

కడప ఇన్చార్జి సెప్టెంబర్ 6 పల్లె వెలుగు కడప జిల్లా ఆర్ సిఎం డయాసిస్ పరిధిలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాల పై విచారణ జరిపించాలని బాధ్యులైన విద్యాశాఖ అధికారులు,ఆర్ సీఎం యాజమాన్యం జాన్సన్ చెట్టూరి పై క్రిమినల్ కేసులు నమోదు కోరతూ శనివారం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్ యు, ఏఐఎస్ బి, పియస్ యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా




**అంకన్న, సుబ్బారాయుడు, జయవర్ధన్ లు మాట్లాడుతూ..**

**2023- 24 గత విద్యా సంవత్సరంలో** ఆర్ సిఎం డయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా తీసుకుంటున్నారని లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందిని, పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు అనురాధ, మీనాక్షి,రాజగోపాల్ రెడ్డి, ఆర్జెడి శామ్యూల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్ సిఎం పాఠశాలల యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆరు మండలాల్లోని విద్యా శాఖ అధికారులు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ ను పక్కనపెట్టి ఆర్.సి.యం డయాసిస్ వారు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ తో జీతాలు చేస్తూ విద్యా వ్యవస్థను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదని,వారి సర్వీస్ రిజిస్ట్రార్ లను తనిఖీ చేసి సమగ్ర విచారణ చేసి తప్పుడు పద్ధతిలో జీతాలు చేస్తున్న విద్యాశాఖధికారులు పై చర్యలు తీసుకొని విద్యార్థులకు రోస్టర్ ప్రకారం ఏ పాఠశాలలో అయితే జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు ఆ పాఠశాలలో తరగతులు బోధించి విద్యాభివ ృద్ధికి తోడ్పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్,పిఎస్ యు జిల్లా కన్వీనర్ గోపి,పిడియస్ యు నగర నాయకుడు కార్తీక్, సురేంద్ర,సుదీర్, మహేష్, ఖలీల్,ఇంతియాజ్, మనోహర్,వెంకటేష్,శ్రీనివాసులు రెడ్డి,రమణ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే 50 పడకల ఆసుపత్రి . ఆక్సిజన్ లేదు వెళ్లిపో

పోరుమామిళ్ల సెప్టెంబర్ 6 పల్లె వెలుగు డాక్టర్ రవి పేరుకే 50 పడగల ఆసుపత్రి ఇక్కడ మాత్రం ఆక్సిజన్ ఉండదు డాక్టర్లు సరిగా ఉండరు అని ప్రజలు వాపోతున్నారు పోరమామిళ్ల 50 పడకల ఆసుపత్రి ఎప్పుడు అభివ ృద్ధి చెందుతుందో తెలియదని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది దీనిని అభివ ృద్ధి చేయాలని నాలుగు మండలాలు ఇక్కడ పోరుమామిళ్ల, కాసినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల ప్రజలు ప్రతినిత్యం పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూ ఉంటారు కానీ ఇక్కడ చూస్తే డాక్టర్లు తక్కువ ఆక్సిజన్ సిలిండర్లు ఉండవు మందులు ఉండవు రక్త పరీక్షలు చేయరు స్కానింగ్ తీయరు గైనకాలజిస్ట్ డాక్టర్ ఉండరు మరి ఎందుకో గాని ఉన్నతాధికారులు దీనినీ గురించి పట్టించుకునే దాఖలాలు లేవు ఇప్పటికైనా ప్రజలందరూ కోరుకునే విధంగా పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీర్చిదిద్దాలని ప్రజలు కోరుకుంటున్నారు

# నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం మూసివేత

బనగానపల్లె సెప్టెంబర్ 6 పల్లె వెలుగు సంపూర్ణ చంద్ర గ్రహణం సందరరేగా అదివారం మధ్యాహ్నం 1-30 నిమిషాల నుండి మరుసటి రోజు సోమవారం ఉదయం 4 గంటల వరుకు ఆలయం మూసివేయడం జరుగుతుందని ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం1.30 నుంచి 8 వ తేదీ ఉదయం 7 .00 గంటల వరుకు ఆలయం లో భక్తులకి దర్శనం కూడా నిలిపివేయడం జరిగి. సోమవారం ఉదయం 4 గంటల నుంచి ఆలయ శుద్ధి పుణ్యహవచన, నిత్య పూజ అనంతరం 7 గంటలకి మహా మంగళ హారతి, భక్తులకి అనంతరం యథా విధిగా భక్తులకి దర్శనం పునరుద్దరించబడుతుంది అని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి ఆలయ అర్చక, వేదంపండితులు, ఆలయ అభివ ృద్ధి కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గిట్టుబాటు ధర లేక రోడెక్కిన అన్నదాతలు.





## ఉల్లికి గిట్టుబాటు ధర లేక కర్నూల్ మార్కెట్ యార్డ్ నందు రోడ్ ఎక్కిన అన్నదాతలు. ఉల్లి రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు ఎస్ వి మోహన్ రెడ్డి

కర్నూలు పల్లె వెలుగు. కర్నూల్ మార్కెట్ యార్డ్ కు వచ్చిన రైతుల నుండి ఉల్లి కొనుగోలు చేయకుండా నిలిపివేయడంతో ఉల్లి రైతులు ఆగ్రహించి ధర్నాకు దిగారు.. రైతులకు మద్దతుగా వైఎస్ఆర్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు...కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ. రైతులు భారీగా ఉల్లి పంటను కర్నూలు మార్కెట్ యార్డ్ కు తీసుకొని వస్తే మార్కెట్లో ప్రస్తుతం ప్రకటించిన 1200 కు ఉల్లి కొనుగోలు చేయకుండా నిలిపివేయడంతో రైతులు మొత్తం ఏం చేయాలో తోషని పరిస్థితిలో కొత్త బస్టాండ్ నడిరోడ్డుపై ధర్నాకు దిగారు.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం మార్కెట్కు వచ్చిన ప్రతి ఉల్లి రైతు నుండి ఉల్లి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు...ప్రభుత్వం ప్రకటించిన 1200 కనీసం వారి కోత కూలీలు ట్రాన్స్పోర్ట్ ఖర్చులకు కూడా సరిపోవని అన్నారు...రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు..రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే మార్కెట్ వచ్చిన ప్రతి రైతు నుండి ఉల్లి మొత్తం కొనుగోలు చేయకపోతే మరి రోడ్డుపైనే కూర్చోవలసి వస్తుందని హెచ్చరించారు..మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి మరియు జాయింట్ కలెక్టర్ నవ్య రైతులు చేస్తున్న ధర్నా దగ్గరకు వచ్చి రైతుల తీసుకొచ్చిన ఉల్లి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాలు ముగించారు...మార్కెట్ యార్డ్ కార్యదర్శి జయలక్ష్మి మరియు జాయింట్ కలెక్టర్ ఉల్లి రైతుల చేస్తున్న ధర్నా దగ్గరకు వచ్చి రైతులు తీసుకువచ్చినఉల్లి పంట మొత్తాన్ని రెండు రోజుల్లో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాలో ముగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు





## ఆళ్లగడ్డ మండలానికి 155.7 మెట్రిక్ టన్నుల యూరియా



ఆళ్లగడ్డ ప్రతినిధిసెప్టంబర్ 6, పల్లె వెలుగు ఆళ్లగడ్డ మండలానికి 155.7 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, ఈ యూరియాను మండలం లోని రైతు సేవా కేంద్రాల ద్వారా శనివారం పంపిణి చేశామని ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి యు.కిషోర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. మండల పరిధిలోని పేరాయిపల్లె లో 19.08 మెట్రిక్ టన్నుల యూరియా 212 మంది రైతులకు, జంబులదిన్నె లో 15.06 మెట్రిక్ టన్నులు 173 మంది రైతులకు, నల్లగట్ల లో 19.98 మెట్రిక్ టన్నులు 222 మంది రైతులకు, కోటకొండ లో 7.38 మెట్రిక్ టన్నులు 82 మంది రైతులకు, 23.94 మెట్రిక్ టన్నులు 266 మంది రైతులకు పంపిణి చేయడం జరిగిందన్నారు. యూరియాకోసం రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా నిల్వలు పుస్కాలంగా ఉన్నాయన్నారు. మండలానికి అవసరమైన యూరియా ను తెప్పించి రైతులకు సరిపడ యూరియా అందజేస్తామని ఆయన తెలిపారు.

## కల్లూరు మండలం లో నిరసన వ్యక్తం చేసిన సచివాలయ ఉద్యోగులు :



కల్లూరు పల్లె వెలుగు... కర్నూలు కల్లూరు మండలం కార్యాలయంలో శనివారం గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. జేఏసీ నాయకులు సచివాలయ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇంటింటి క్లస్టర్ పనులను కేటాయిస్తూ తీసుకున్న ప్రభుత్వం నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమే కానీ వాలంటీర్లు కాదని తెలియజేశారు. అందరి ఉద్యోగులకు జాబ్ చార్ట్ పరంగా విధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## మాల మహానాడు సంఘాలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయల ముట్టడికి తరలిరండి

### మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టిమల్ల సమ్మయ్య



ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 06( పల్లె వెలుగు ) సెప్టెంబర్ 8 న రాష్ట్రం లోని ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయలు ముట్టడికి జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు చిట్టి మల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలోని మాల విద్యార్థి యువకులు మాల మహానాడు సంఘాలు ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి రావాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తూ అణిచివేస్తున్న తీరు దురద ృష్టకరం అని మాల దళితుల మధ్య అగాధలు సృష్టించి దళితులకు తీరని అన్యాయం చేశారు, అంతేకాకుండా జీవో నెంబర్ 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేశారని వాపోయారు, రోస్టర్ పాయింట్ 22 నుండి 16 పాయింట్ కు తగ్గించాలని ఆ విధంగా జీవోను సవరించాలని చిట్టి మల్ల సమ్మయ్య డిమాండ్ చేశారు, ఈ విషయం పట్ల తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాల ఎమ్మెల్యేలు మంత్రులు కనీసం నోరైనా మెదపకుండా మాల మేధవు లకు విద్యార్థులకు ద్రోహం చేస్తున్నారని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు నోరు మెదపడం లేదని ఈ సందరరేగా చిట్టిమల్ల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్న మాల ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ ఒక్కతాటిపైకి వచ్చి మాల ప్రజాపతినిధులు అసెంబ్లీలో చర్చించాలని కోరారు, అసెంబ్లీలో చర్చించకుండా మాలలకు అన్యాయం చేస్తూ ఉంటే మంత్రులు ఎమ్మెల్యేల ఇళ్లను కూడా ముట్టడించి రాష్ట్రవ్యాప్తంగా మాల సోదరులందరూ మాల ఎమ్మెల్యేలు మంత్రులపై తిరగబడే రోజులు వస్తాయని గుర్తించుకోవాలని ఈ సందరరేగా చిట్టిమల్ల సమ్మయ్య హెచ్చరించారు మాలల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 8వ తారీఖున 119 నియోజకవర్గాలలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయన్నీ ముట్టడిస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజవర్గం నుండి మాల సోదరీ సోదరీమణులు అందరూ ప్రతి జిల్లాలో ప్రతి మండల గ్రామాల నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి మాలలు అధిక సంఖ్యలో తరలిరావాలని సమ్మయ్య పిలుపునిచ్చారు. అదేవిధంగా జీవో నెంబర్ 99 ప్రతులను దగ్ధం చేయాలని మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా ఎన్ని కుట్రలు చేసిన సహించేది లేదని మాల సోదరులు ఎవరు కూడా చూస్తూ ఊరుకోరని ఈ సందరరేగా చిట్టి మల్ల సమ్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# విఘ్నేశ్వరుడు సేవలో చిలువేరు సమ్మిగౌడ్.





## పలు గ్రామాలలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున విగ్రహాలు, టీ షర్టుల బహూకరణ. అందరూ సుభిక్షంగా ఉండాలన్నదే సమ్మిగౌడ్ ఫౌండేషన్ లక్ష్యం.

కేసముద్రం, సెప్టెంబర్ 06( పల్లె వెలుగు ప్రతి ఒక్కరు మొదలు పెట్టిన పనిలో ఎలాంటి విఘ్నాలు లేకుండా ఉండేలా వినాయకుడి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుభిక్షంగా ఉండాలన్నదే సమ్మి గౌడ్ ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మి గౌడ్ అన్నారు. శుక్రవారం ఫౌండేషన్ తరపున బహుకరించిన పలు వినాయక మండపాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరి ఆదరాభిమానాలతో తనకు వీలైనంత సేవ చేయడానికి ముందుకు వచ్చానని, దానికి ఎలాంటి విఘ్నాలు లేకుండా వినాయకుడు చూసుకుంటాడని ఆశిస్తున్నానన్నారు. ఈ మేరకు కల్వల గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక ఆధ్వర్యంలో మహిళలు ఏర్పాటు చేసిన ఏకదంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లో కేసరిమిత్ర యూత్ వారు ఏర్పాటు చేసిన గణనాథుని ప్రత్యేక పూజలో పాల్గొని లడ్డు లక్కీ డ్రా లో పాల్గొని విజేతలకు అందజేశారు. అలాగే ఉత్ సభ్యులకు 45 టీ షర్టులను సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా అందించారు. అమీనాపురం గ్రామంలోని అభయ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలోని గణపతి పూజలో వద్దిరాజు దేవేందర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## యూరియా పంపిణీ కోసం కమిటీల ఏర్పాటు.

### రైతులకు ఇబ్బందులు లేకుండా చూడడమే లక్ష్యం.

### మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ రాజు.



కేసముద్రం, సెప్టెంబర్ 06( పల్లె వెలుగు మండలంలోని రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయడం కోసం గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు కేసముద్రం మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ రాజు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి అధ్యకతన ఏఈవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేసముద్రం మండలం లోని 2 ప్రాథమిక వ్యవసాయ సంఘాల పరిధిలోని 6 యూరియా పంపిణి కేంద్రాలు, 2 ఎఫ్ పి ఓ సెంటర్ ల ద్వారా రైతులకు యూరియా పంపిణి చేయడానికి జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ మహబూబాబాద్ ఆదేశాల మేరకు పిఎసిఎస్ సెంటర్ వారీగా కమిటీలు, మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేశారు. పిఎసిఎస్ సెంటర్ పరిధిలో ఏఈఓలు, పంచాయతీ సెక్రటరీ, పిఎసిఎస్ సెంటర్ ఇంచార్జ్, ఎఫ్ఏ, వార్డ్ ఆఫీసర్, ఐకెపీ సీసీ, విపిఓ లు సభ్యులుగా ఉంటారని, మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఏఓ లు పర్యవేక్షకులుగా ఉండి, 2025-26 వానాకాలం సీజన్ చివరి వరకు (సెప్టెంబర్), యూరియా రైతులకు, ఇబ్బంది కలగకుండా చుడాలని మండల ప్రేత్యేక అధికారి గారు తెలియజే చేశారు. క్షేత్రసాయి అధికారులు, ఎలాంటి అలసత్వం వహించకుండా ఈ నెల చివరి వరకు, అన్ని శాఖల సమన్వయముతో రైతులకు ఎంటువంటి అసౌకర్యం కలగకుండా యూరియా పంపిణి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ క్రాంతి, నాయబ్ తహశీల్దార్ ఎర్రయ్య, మండల వ్యవసాయాధికారి వెంకన్న, ఎస్ఐ కరుణాకర్, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email